

రంజాన్ వేళలు | ఇఫ్తార్ (గురువారం) : 6.22 | సహరి (శుక్రవారం) : 4.48





భక్తుల నడుమ ఎదురుకోలు ఉత్సవం

రంగా... రంగ రంగా... గోవిందా.. గోవింద... జైజై రంగా... నామస్మరణతో నెల్లూరులోని రంగ నాయకులపేట, సంతపేట ప్రాంతాలు మారుమోగాయి. ప్రసిద్ధ తల్పగిరి రంగనాథ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో బుధవారం రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. జిల్లా నలుమూలల నుంచి కులమతాలకు అతీతంగా వేలాది మంది భక్తులు తరలిరావడంతో స్వామివారి ఆలయ మాడవీధులు కిటకిటలాడాయి.

వైభవంగా రంగనాథుడి రథోత్సవం

ఎదురుకోలుకు తరలివచ్చిన వేదగిరీశుడు

రంగా... రంగ రంగా..!!







ఉదయం ప్రత్యేక పూజల అనంతరం భూ, నీలా సమేత శ్రీరంగనాథస్వామిని వేద మంత్రాలతో పల్లకిలో చిత్రకూటం వరకు ఊరేగింపుగా తీసుకువచ్చి రథంలో కొలువు దీర్చారు. అనంతరం రథానికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ చైర్మన్ మంచికంటి శ్రీనివాసులు, సహాయ కమిషనర్ డబ్బుగుంట వెంకటేశ్వర్లు, ఉత్సవ అధికారి... దేవదాయ శాఖ జిల్లా సహాయ కమిషనర్ జీ శ్రీనివాసులు గుమ్మడికాయతో దిష్టితీసి కొట్టారు. ఆ తర్వాత రథం ముందుకు సాగింది. భక్తులు అడుగడుగునా గుమ్మడికాయలు, కొబ్బరి కాయలు, ఉప్పు-మిరియాలు సమర్పించి, కర్పూర హారతులిచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. తూర్పు వీధి నుంచి ఆలయం వరకు, ఆలయం నుంచి సంతపేట నాలుగుకాళ్ల మండపానికి రథాన్ని భక్తులు ఉత్సాహంగా లాగారు.

● ఆకట్టుకున్న ఎదురుకోలు

రంగనాథస్వామి రథోత్సవానికి వేదగిరి నుంచి చెంచులక్ష్మి, ఆదిలక్ష్మి సమేత నరసింహస్వామి కొండదిగి వచ్చారు. స్వామివారికి వేదగిరి నుంచి నెల్లూరు నగరం వరకు భక్తులు ఆహ్వానం పలుకుతూ కర్పూర నీరాజనాలు అర్పించారు. అనంతరం వేదగిరీశుడి తరఫున శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగనాథుడికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా అర్చక స్వాములు ఎదురుకోలు ఘట్టాన్ని ఆసక్తికరంగా నడిపారు. నరసింహ స్వామి అలగడం, రంగనాథస్వామి బతిమలాడడం వంటి ఘటనలతో ఎదురు సన్నాహాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. సాయంత్రం పూలంగిసేవ, అనంతరం ఊంజల్‌సేవ, పొన్నవాహన సేవ నేత్రపర్వంగా జరిగాయి.

● నేత్రపర్వంగా తెప్పోత్సవం

బుధవారం రాత్రి మూలాపేటలోని మూలస్థానేశ్వర స్వామి ఆలయ కోనేరులో తెప్పోత్సవం నయనానంద కంగా జరిగింది. రథోత్సవానికి విచ్చేసిన వేదగిరీశుడికి రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఆతిథ్య మిచ్చి మర్యాదలు చేసి తెప్పోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ పుష్ప, విద్యు ద్దీపాలంకరణతో తెప్పలను ముస్తాబు చేశారు. చెంచులక్ష్మి, ఆదిలక్ష్మి సమేత నరసింహస్వామి, రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాలస్వామి తెప్పలపై విహరించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

- నెల్లూరు (సాంస్కృతికం)



మనుబోలులో పదో తరగతి విద్యార్థుల ఆనందం

పరీక్షలు అయిపోయాయ్!

ముగిసిన పదో తరగతి ప్రధాన పరీక్షలు

విద్యార్థులకు ఉపశమనం ● 1 నుంచి మూల్యాంకనం

నెల్లూరు (విద్య), మార్చి 27 : జిల్లాలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు బుధవారంతో ముగిశాయి. ఈ నెల 18న ప్రారంభమైన పరీక్షల్లో ప్రధాన మైనవి పూర్తయ్యాయి. చివరి రోజు సోషల్ పరీక్ష నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 176 పరీక్ష కేంద్రాల్లో 29,824 మంది విద్యార్థులు హాజరుకావాల్సి ఉండగా 28,455 మంది హాజరుకాగా 1,369 మంది గైర్హాజర య్యారు. వీరిలో రెగ్యులర్ విద్యార్థులు 28,428 మందికి 27,735 మంది, ప్రైవేట్ విద్యార్థులు 1,396 మందికి 720 మంది హాజరయ్యారు. విద్యాశాఖ జేడీ, జిల్లా పరిశీలకుడు మువ్వా రామలింగం ఎనిమిది కేంద్రాలను పరిశీలించారు. డీఈవో పీజేవీ రామారావు ఒకటి, ఫ్లైయింగ్ స్క్వాడ్ 59 కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ ఏడాది ఒక్క మాల్ ప్రాక్టీస్ కేసుకూడా నమోదు కాలేదని అధికారులు పేర్కొన్నారు. ఇక, గురువారం ఫస్ట్‌లాంగ్వేజ్ పేపర్-2 (కాంపోజిట్ కోర్స్), ఓఎస్సెస్సీ మెయిన్ లాంగ్వేజ్ పేపర్-1 (సంస్కృతం, అరబిక్, పర్షియన్), 30న ఓఎస్సెస్సీ మెయిన్ లాంగ్వేజ్ పేపర్-2(సంస్కృతం, అరబిక్, పర్షియన్), ఎస్సెస్సీ ఒకేష నల్(థియరీ) పరీక్షలు జరుగుతాయని తెలిపారు. కాగా, ఏడాదంతా కష్టపడి చదవిన విద్యార్థులకు పరీక్షలు అయిపోవడంతో ఉపశమనం లభించింది. చివరి రోజున ఉపాధ్యా యులకు, సహచర విద్యార్థులకు కన్నీటితో వీడ్కోలు పలికారు. మరికొంతమంది తల్లిదండ్రుల తో, స్నేహితులతో కలిసి ఐస్‌క్రీమ్ పార్లర్లకు వెళ్లి సేదతీరారు. ఈ పరీక్షలకు సంబంధించి ఏప్రిల్ 1వతేదీ నుంచి 8వతేదీ వరకు మూల్యాంకనం జరుగుతుందని డీఈవో రామారావు తెలిపారు. నెల్లూరులోని దర్గామిట్ట జడ్పీ ఉన్నత పాఠశాలలో స్పాట్ వాల్యుయేషన్ కేంద్రం ఏర్పాటు చేశామని, ఈ మేరకు ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. మిగిలిన పరీక్షలు పూర్తయి న వెంటనే సమావేశం నిర్వహించి సిబ్బందికి, ఉపాధ్యాయులకు విధులు కేటాయిస్తామని పేర్కొన్నారు.

సెలవుపై వెళ్లిపో!

● కందుకూరులో 12 మంది ఆర్పీలను సస్పెండ్ చేయడమే కారణం
● తమ మాటలు వినలేదనే ఉక్రోశం
● ఆంక్షలు అమలులో ఉన్నా.. అడ్డగోలుగా అధికార దుర్వినియోగం

ఎన్నికల షెడ్యూల్ విడుదలైనా, ఆంక్షలు అమలులో ఉన్నా అధికార పార్టీ నాయకులకు మాత్రం లెక్కేలేదు. అధికారులపై పెత్తనం చేయడం మానడం లేదు. ఎన్నికల ప్రచారానికి సహకరించని అధికారులను సెలవుపై వెళ్లిపొమ్మని హుకుం జారీ చేస్తున్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనలకు కట్టుబడి పనిచేసిన పాపానికి ఏం చేయాలో దిక్కుతోచక జిల్లా అధికారులు తలలు పట్టుకుంటున్నారు. న్యాయం కోసం ఉన్నతాధికారుల కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. తాజాగా జిల్లాలో చోటు చేసుకున్న ఓ సంఘటన అధికారులపై వైసీపీ నాయకుల జులుం ఏ స్థాయిలో కొనసాగుతోందో తెలియజేస్తోంది.



నెల్లూరు, మార్చి 27 (ఆంధ్రజ్యోతి) : వైసీపీ ఎన్నికల ప్రచారానికి వలంటీర్లను, డ్వాక్రా సంఘాలను అడ్డగోలుగా వాడుకునే ప్రయత్నం చేస్తున్న విషయం తెలిసిందే. వీరి ఒత్తిడి తట్టుకోలేక ఎన్నికల ప్రచారాల్లో పాల్గొని ఉద్యోగాలు ఊడగొట్టుకున్న వారి సంఖ్య జిల్లాలో రోజు రోజుకు పెరుగుతోంది. ఈ క్రమంలోనే డ్వాక్రా సంఘాలను పెద్ద ఎత్తున ప్రచారానికి వినియోగించేలా చూడాలని మెప్మా అధికారులపై తీవ్రమైన ఒత్తిడి తెస్తున్నారు. ఈ ఒత్తిడికి తలొగ్గిన నేరానికి కందుకూరు నియోజక వర్గంలో 12 మంది ఆర్పీలను సస్పెండ్ చేశారు. తమ పరిధిలోని డ్వాక్రా సంఘ మహిళలపై ఒత్తిడి తెచ్చి మేదరమిట్లలో జరిగిన జగన్ సభకు తరలించారన్న అభియోగాలపై ఈ 12 మందిపై చర్యలు తీసుకోవాలని కందు కూరు సబ్‌కలెక్టర్ విద్యాధరి డ్వామా పీడీ రవీంద్రను ఆదేశించారు. ఈ నివేదిక ఆధారంగా డ్వామా పీడీ ఈ నెల 25వ తేదీన కందుకూరు నియోజకవర్గ పరిధిలోని 12 మంది రిసోర్స్ పర్సన్స్ (ఆర్పీ)లను సస్పెండ్ చేశారు.

● మింగుడు పడకనే!

ఈ ఆర్పీలపై చర్యలు తీసుకోవద్దని వైసీపీలో నెం.2 అయిన నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి విజయసాయిరెడ్డి మెప్మా పీడీని కోరినట్లు చెబుతున్నారు. అయితే పై అధికారుల ఉత్తర్వులను అమలు చేయక తప్పని పరిస్థితుల్లో పీడీ ఆర్పీలపై వేటు వేయక తప్పలేదని ఆ శాఖ సిబ్బంది అంటున్నారు. ఇదే తరహాలో నెల్లూరు నగరంలో సైతం డ్వాక్రా మహిళలను వైసీపీ ఎన్నికల ప్రచారానికి వినియోగించేలా చూడాలని విజయసాయితో పాటు వైసీపీకి చెందిన ఇతర నాయకులు మెప్మా పీడీపై ఒత్తిడి తెచ్చినట్లు తెలిసింది. ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డిల మాటలను లెక్క చేయడం లేదనే ఉక్రోశం పీడీపై ఉందని ఆ శాఖ సిబ్బంది అంటున్నారు. ఓ వైపు సీఎం సభకు జనాలను తరలించిన ఆర్పీలపై వేటు వేయడం, మరోవైపు నెల్లూరు నగరంతో పాటు జిల్లాలోని మిగిలిన పట్టణాల పరిధిలో మెప్మా సిబ్బందిని అధికార పార్టీ ప్రచారాలకు వినియోగించకపోవడం పై రెండు కారణాలతో మెప్మా పీడీని జిల్లా నుంచి సాగనంపాలని అధికార పార్టీ నాయకులు నిర్ణయించుకున్నట్లు తెలిసింది. ఈ క్రమంలో నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి విజయసాయిరెడ్డి మెప్మా పీడీని సెలవుపై వెళ్లిపోవాలని గట్టిగా ఆదేశించినట్లు సంబంధిత శాఖలో ప్రచారం జరుగుతోంది. దీనిని బలపరిచేలా మెప్మా పీడీ బుధవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు కార్యాలయానికి వెళ్లలేదు. తనను సెలవుపై వెళ్లిపొమ్మని వైసీపీ నేతలు చేస్తున్న ఒత్తిడిని పై అధికారులకు విన్నవించుకున్నట్లు తెలిసింది. అయితే మెప్మా అధికారి వేడుకోళ్ల పట్ల ఉన్నతాధికారులు ఎలా స్పందిస్తారో వేచి చూడాలి. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న క్రమంలో రాజకీయ ఒత్తిళ్లను లెక్కచేయవద్దని మెప్మా అధికారికి ధైర్యం చెబుతారో లేదా చడీచప్పుడు లేకుండా సెలవుపై వెళ్లిపొమ్మని సలహా ఇస్తారో, ఎన్నికల కోడ్ ఎంత పకడ్బందీగా అమలవుతుందో.. అది అధికారులకు ఏ మాత్రం రక్షణగా నిలుస్తోందో ఈ సంఘటనతో రుజువు కానుందని జిల్లా ఉద్యోగ వర్గాలు అనుకొంటున్నాయి.

వ్యక్తిగత విమర్శలు చేయొద్దు

● రాజకీయ ప్రతినిధులతో కలెక్టర్

నెల్లూరు(హరనాథపురం), మార్చి 27 : ఎన్నికల ప్రచారాల్లో రాజకీయ పార్టీల నాయకులు వ్యక్తిగత విమర్శలు చేయొద్దని కలెక్టర్ హరినారాయణన్ సూచించారు. వ్యక్తిగత విమర్శలతోపాటు కుల, మతాల ప్రస్తావన లేకుండా ప్రచారం చేసుకోవాలన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని శంకరన్ హాల్లో రాజకీయ పార్టీల ప్రనిధులతో జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. అభ్యర్థులు నామినేషన్ పత్రాలు పూర్తి చేసే సమయంలో ఎటువంటి తప్పులు, కొట్టివేతలు లేకుండా ఖాళీలను పూర్తిగా నింపాలన్నారు. ఏప్రిల్ 18న నామినేషన్ల స్వీకరణ, 25న నామినేషన్ ప్రక్రియ ముగుస్తుందన్నారు. 26న నామినేషన్ల పరిశీలన, 29న నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందని పేర్కొన్నారు. కాగా, జిల్లాలో ప్రస్తుతం 20,41,258 మంది ఓటర్లు ఉన్నారని, వచ్చే నెల 15 వరకు ఫారం-6 ద్వారా ఓటరు నమోదు ప్రక్రియ కొనసాగుతుందని చెప్పారు. జిల్లాలో ఫారం-6కు సంబంధించి 6644 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. వీటిని పరిష్కరించేందుకు చర్యలు చేపట్టామన్నారు. ఈ సమావేశంలో డీఆర్వో లవన్న, సమాచారశాఖ డిప్యూటీ డైరెక్టర్ సదారావు, జి. నారాయణ (వైసీపీ), చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి (టీడీపీ), శ్రీనివాస్ (బీజేపీ), మస్తానయ్య, శ్రీరామ్ (బీఎస్పీ), ఎన్నికల సెక్షన్ సూపరింటెండెంటు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

● ఓట్ల లెక్కింపు కేంద్రం వద్ద పటిష్ట భద్రత

నెల్లూరురూరల్ : ఓట్లు లెక్కించే ప్రాంతాలు, కేంద్రాలు వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని కలెక్టర్, ఎన్నికల అధికారి ఎం హరినారాయణన్ పోలీసు అధికారులను ఆదేశించారు. ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డితో కలిసి రూరల్లోని ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాలలో స్ట్రాంగ్ రూములను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇక్కడ ఓట్ల లెక్కింపు కేంద్రాలు ఉన్నందున అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. లైట్లు, బారికేడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. నిరంతరం నిఘా కోసం సీసీ కెమెరాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. వారి వెంట జేసీ సేతు మాధవన్, ఎన్ఎంసీ కమిషనర్ వికాస్ మర్మత్, అదనపు ఎస్పీ సౌజన్య ఉన్నారు.

కోవూరును రోల్‌మోడల్‌గా అభివృద్ధి చేస్తాం

● రామతీర్థం ప్రచారంలో ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి

విడవలూరు, మార్చి 27 : ఎన్నికల్లో నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గంలో తనను, కోవూరులో ప్రశాంతిరెడ్డిని గెలిపిస్తే కోవూరును రాష్ట్రంలోనే రోల్‌మోడల్‌గా అభివృద్ధి చేస్తామని టీడీపీ ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి స్పష్టం చేశారు. బుధవారం రామ తీర్థం గ్రామంలోని కామాక్షిదేవి సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో వేమిరెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పొన్నపూడి కొత్తూరులో టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి పోలంరెడ్డి దినేష్‌రెడ్డితో కలిసి ప్రచారం చేశారు. ప్రతి ఇంటికి తిరుగుతూ కరపత్రాలు అందజేసి సైకిల్ గుర్తుకి ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో రోడ్ల దగ్గర నుంచి వీధిదీపాల వరకు, యువతకు ఉద్యోగాలు, స్థానిక మత్స్యకారులకు వసతులు వంటివి అనేకం ఏర్పాటు చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. వైసీపీని ఓడించడానికి ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని అన్నారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో చంద్రబాబు అధికారంలోనికి వస్తే జిల్లాతో పాటు కోవూరు నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఆవుల వాసు, కల్యాణ్‌రెడ్డి, కొడూరు కమలాకర్‌రెడ్డి, ఆవుల రవీంద్ర, బెజవాడ వంశీ కృష్ణారెడ్డి, బెజవాడ గోవర్ధన్‌రెడ్డి, సత్యవోలు సత్యంరెడ్డి, ఎస్.కె. రఫీ, ఉచ్చూరు సుదీప్ రెడ్డి, శ్రీహరికోట గోపి, కోమారి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. కాగా, రామతీర్థం, రామచంద్రాపురం గ్రామాల్లో వేమిరెడ్డి దంపతులకు ప్రజలు, మత్స్యకారులు అడుగడు గునా బ్రహ్మరథం పట్టారు. బాణాసంచా కాల్చి, తీన్మార్ బ్యాండ్‌లతో ప్రచారం జరుగు తుండగా మహిళలు గుమ్మడి కాయలతో దిష్టి తీశారు.





ప్రచార రథంపై వేమిరెడ్డి దంపతులు

రేపు కావలి, వింజమూరులలో 'ప్రజాగళం'!

● రానున్న టీడీపీ అధినేత చంద్రబాబు

కావలి/వింజమూరు, మార్చి 27 : టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు చేపట్టిన 'ప్రజాగళం' కార్యక్రమం శుక్రవారం మధ్యాహ్నం కావలి, వింజమూరులలో జరగనుంది. ఈ మేరకు ఏర్పాట్లను బుధవారం టీడీపీ జాతీయ ప్రధానకార్యదర్శి బీద రవిచంద్ర, అభ్యర్థులు కాకర్ల సురేష్, కావ్య క్రిష్ణారెడ్డి తదితరులు పరిశీలించారు. చంద్రబాబు పర్యటనకు సంబంధించి కేడర్‌కు పలు సూచనలు చేశారు. కావలిలోని జడ్పీ స్కూల్ క్రీడా మైదానం వద్ద హెలిప్యాడ్ నుంచి తుమ్మల పెంట రోడ్డు మీదుగా ఎన్టీఆర్ విగ్రహం సెంటర్‌కు వచ్చి అక్కడ సభలో చంద్రబాబు మాట్లాడనున్నట్లు నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మాలేపాటి సుబ్బానాయుడు, పమిడి రవికుమార్ చౌదరి, కొండూరు పోలిశెట్టి, గుంటుపల్లి రాజకుమార్ చౌదరి, జ్యోతిబాబూరావు, దేవకుమార్ తదితరులు పాల్గొన్నారు. అలాగే వింజమూరు పంచాయతీ పరిధిలోని బొమ్మరాజు చెరువు సమీపంలో ఉన్న టీడీపీ కార్యాలయం నుంచి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్, మాజీ ఎమ్మెల్యేలు కంభం విజయరామిరెడ్డి, వంటేరు వేణుగోపాల్‌రెడ్డి, జడ్పీ మాజీ చైర్మన్ చెంచలబాబు, రాబిన్‌శర్మ టీంతో కలిసి బంగ్లా సెంటర్, ఆర్టీసీ, పంచాయతీ, పాత బస్టాండ్ సెంటర్లను బీద రవిచంద్ర పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు గొంగటి రఘునాథరెడ్డి, రవీంద్రబాబు, కాకర్ల వెంకట్, చల్లా వెంకటేశ్వర్లుయాదవ్, చల్లా శ్రీనివాసులు పాల్గొన్నారు.



కావలిలో నాయకులతో మాట్లాడుతున్న బీద రవిచంద్ర

- రెండేళ్ల నుంచి వర్షాభావ పరిస్థితులు
- అడుగంటుతున్న భూగర్భజలం
- నిలువునా ఎండుతున్న చెట్లు

బత్తాయి రైతుకేది భరోసా..?

- పట్టించుకోని పాలకులు
- ప్రభుత్వ ప్రోత్సాహమూ కరువే...



వర్షాభావంతో దాసరిపల్లిలో నిలువునా ఎండిన బత్తాయి చెట్లు



బోరుబావిలో భూగర్భజలం అడుగంటిపోవడంతో నీరందక వాడుతున్న బత్తాయి చెట్లు

ఉదయగిరి రూరల్, మార్చి 27: బత్తాయి అంటేనే గుర్తుకొచ్చేది మెట్టప్రాంతమైన ఉదయగిరి. బత్తాయి సాగులో ఉదయగిరి నియోజకవర్గానికి జిల్లాలో ప్రత్యేకస్థానం ఉంది. వరికుంటపాడు మండలం రామాపురం, ఉదయగిరి మండలం దాసరిపల్లి గ్రామాలు బత్తాయి సాగులో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో ఉండేవి. ఈ ప్రాంతంలో వేలఎకరాల్లో బత్తాయి సాగు ఉండడంతో దేశంలోని అన్ని రాష్ట్రాలకు ఎగుమతి చేసి రైతులు అధిక లాభా లు గడించే వారు. ఇదంతా ఒకప్పటి మాట. నాటి తోటలు, లక్షల దిగు బడులు నేడు కనుమరుగయ్యాయి. 2014 నుంచి 2018 వరకు తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెల కొనడంతో చెట్లు నిలువునా ఎండి పోయాయి. దీంతో రైతులకు కోలుకోలేని దెబ్బ తగిలింది. ఎండిన చెట్లు వంట చెరకుగా ఉపయోగ పడ్డాయే తప్ప ప్రభుత్వం ఆదుకున్న దాఖలాల్లేవు. కేంద్ర బృందం క్షేత్రస్థాయి పరిశీలన చేసినా రైతులకు ప్రయోజనం శూన్యం. 2019 నుంచి 2022 వరకు వర్షాలు సమృద్ధిగా కురవడంతో మెట్ట రైతులకు బత్తాయి సాగుపై ఆసక్తి పెరిగింది. ఎండిన చెట్లను నరికిన స్థానాల్లో మళ్లీ అరకొరగా సాగు చేప ట్టారు. అయితే రెండేళ్లుగా వర్షాలు సమృద్ధిగా కురవక పోవడంతో భూగర్భజలం అడుగంటి బోర్లలో నీటిమట్టం తగ్గుతుండడంతో నాటి

పట్టించుకోని పాలకులు

కాలం కలిసిరాక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. తీవ్ర వర్షాభావ పరిస్థితులతో తోటల్లోని బోరు బావుల్లో భూగర్భజలం అడుగంటుతోంది. నీరు అందక బత్తాయి చెట్లు నిలువునా ఎండుతున్నాయి. ఐదేళ్లగా వైసీపీ ప్రభుత్వం పట్టించుకోకపోవడంతోనే ఈ దుస్థితి నెలకొందని రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారు. కేంద్ర బృందం రెండు పర్యాయాలు నియోజకవర్గంలో పర్యటించి బత్తా యి పంటలను పరిశీలించింది. క్షేత్రస్థాయిలో గ్రామాలకు వెళ్లి ఎండిన తోటలను కళ్లారా చూడడంతో పాటు రైతుల గోడు వినింది. బృందం తమ కన్నీటి కష్టాలు వినడంతోపాట స్వయంగా ఎండిన తోటలను చూశారులే.. ఎంతోకొంతమేర సాయమందుతుందిలే అనుకొన్న రైతులకు నిరాశే మిగిలింది.



వంట చెరకుగా బత్తాయి చెట్లు

పరిస్థితులు తలుచు కుంటూ రైతులు ఆందోళన చెందుతున్నారు.


● బీళ్లుగా భూములు

పదేళ్ల క్రితం ఉదయగిరి నియోజకవర్గంలో 35 వేల ఎకరాల్లో బత్తాయి సాగు ఉండేది. ఇక్కడ నుంచి ఢిల్లీ, మహారాష్ట్ర, కోల్‌కటా, చెన్నై, నాగపూర్, హైదరాబాదు, విజయ వాడ, బెంగళూరు తదితర ప్రాం తాలకు బత్తాయి కాయలను ఎగు మతి చేసే వారు. తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా ఏడాదికేడాది చెట్లు ఎండి పోవడంతో సాగు విస్తీర్ణం తగ్గింది. చెట్లను రక్షించుకు నేందుకు రైతులు రూ.లక్షలు వెచ్చించి బోర్లు వేయించారు. అయినా చుక్క నీరు పడకపోగా రైతులకు అప్పులే మిగిలాయి. కొందరు రైతులు పొలాలకు కిలోమీటర్ల దూరంలో బోర్లు వేసి పైపులైన్‌ల ద్వారా చెట్లకు నీరు అందించినా దిగుబడి, ధర లేక తీవ్ర నష్టాలను చవి చూశారు. వర్షాభావంతో బత్తాయి తోటలు కళ్లెదుటే ఎండిపోవడంతో కొందరు రైతులు తోటల్లోనే ప్రాణాలు వది లారు. బత్తాయి సాగు చేసిన భూములన్నీ బీడు భూములుగా మారాయి. ప్రస్తుతం లేత, ముదురు తోటలు కలిపి నియోజక వర్గంలో 1750 ఎకరాల్లోపు బత్తాయి సాగులో ఉందంటే కరువు ఛాయలు ఎంతలా ఉన్నాయో అర్థం అవుతుంది.

● ప్రభుత్వాల ప్రోత్సాహమేది ?

పండ్ల తోటల పెంపకం రైతులకు ప్రభుత్వాల ప్రోత్సాహం కరువైంది. ఉపాధి హామీ పథకం కింద పండ్ల తోటలు సాగు చేసే రైతులకు ప్రోత్సాహం అందిస్తోంది. పథకంలో భాగంగా గుంత తవ్వే దగ్గర నుంచి మొక్క నాటి, మూడేళ్ల మొక్కలకు నీరు పట్టేంత వరకు నగదు చెల్లి స్తుంది. జిల్లాలో ఎండిన బత్తాయి చెట్ల స్థానంలో రైతులు మళ్లీ బత్తాయి సాగు చేపట్టారు. అయితే బిల్లుల మంజూరులో ప్రభుత్వం జాప్యం చేస్తుం డడం, నగదు కోసం ఉపాధి కార్యాలయాల చుట్టూ రైతులు ప్రదక్షిణలు చేయాల్సి రావడంతో పెద్దగా ఆసక్తి చూపడంలేదు. వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి సూక్ష్మ సేద్యానికి (డ్రిప్) మంగళం పాడింది. దీంతో పండ్లతోటల సాగుకు రైతులు వెనుకంజ వేస్తున్నారు. ప్రధానంగా బత్తాయి సాగుకు సూక్ష్మసేద్యం ఎంతో ఉపయోకరంగా ఉంటుంది. నీటి ఆదాతో పాటు రైతుల శ్రమ, పెట్టుబడులు తగ్గుతాయి. రైతుల నుంచి వస్తున్న వినతులను పరిగణలోకి తీసుకొని 2022-23 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వ సూక్ష్మ సేద్య పరికరాలకు మంజూరుకు శ్రీకారం చుట్టిం ది. అయితే గత ప్రభుత్వంలో మాదిరిగా సబ్సిడీ లేకపోవడం, నిబంధనలు అడ్డు రావడంతో రైతులు వాటి కోసం పెద్దగా ఆసక్తి చూపలేదు.

రెండేళ్ల నుంచి నష్టపోతున్నాం...



ఐదేళ్ల క్రితం ఏర్పడిన కరువు కారణంగా బత్తాయి సాగు తుడిచిపెట్టుకు పోయింది. ప్రస్తుతం గ్రామంలో లేత, ముదురు తోటలు 100 ఎకరాల్లో సాగులో ఉంది. అయితే రెండేళ్ల నుంచి మళ్లీ తీవ్ర వర్షాభావ పరిస్థితుల నెలకొనడంతో బోరు బావుల్లో నీరు అడుగంటి పోతుంది. ప్రస్తుతం ధర, దిగుబడి ఆశించిన మేర లేకపోవడంతో నష్టపోతున్నాం.

- సయ్యద్ గౌస్‌మొహీద్దీన్, రైతు, దాసరిపల్లి

ప్రభుత్వాల ప్రోత్సాహం కరువు



బత్తాయి రైతులకు ప్రభుత్వాల ప్రోత్సాహం కరువైంది. తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా బత్తాయి తోటలు నిలువునా ఎండి పోయాయి. రెండు పర్యాయాలు కేంద్ర బృందం క్షేత్రస్థాయి పరిశీలన చేసి రైతుల కన్నీటి గాథను విన్నా సాయమందించిన దాఖలాల్లేవు. మార్కెట్ సౌకర్యం, జ్యూస్ పరిశ్రమ ఏర్పాటు చేసి ప్రభుత్వం ప్రోత్సహిస్తే బత్తాయి సాగులో రాణించి రైతులు ఆర్థికంగా స్థిరపడే అవకాశముంది.

- నారపరెడ్డి, రైతు, యర్రబల్లిగుంట

రూ.లక్షల్లో నష్టపోయాం...



రూ.లక్షలు పెట్టుబడి పది ఎకరాల్లో బత్తాయి తోట సాగు చేశా. దిగుబడి చేతికొచ్చే సమయానికి తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా చెట్లు నిలువునా ఎండి పోవడంతో తీవ్రంగా నష్టపోయా. ప్రస్తుతం కూలి పనులకు వెళుతూ జీవనం సాగిస్తున్నా.

- సయ్యద్ తాజుద్దీన్, రైతు, దాసరిపల్లి

‘ఉపాధి’లో అవినీతిపై విచారణ

కలువాయి, మార్చి 27: మండలంలోని కేసీ గోపవరం, చింతలపాళెం గ్రామాల్లో జరిగిన జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం పనుల్లో అవినీతి చోటు చేసుకుందని అందిన ఫిర్యాదు మేరకు, బుధవారం ఉపాధి పథకం అంబుడ్స్‌మన్ వెంకటరెడ్డి విచారణ చేపట్టారు. కేసీ గోపవరంలో లేని కొంతమంది పేర్లను ఎస్సీ, ఎస్టీ కుటుంబాల జాబ్‌కార్డుల్లో చేర్పించి మస్టర్లు వేసుకుని ఉపాధి నిధులు స్వాహా చేసినట్లు వచ్చిన ఫిర్యాదుపై ఆయన విచారించారు. 10 రోజుల్లో ఇందుకు సంబంధించిన ఆధారాలు సమర్పించాలని క్షేత్ర సహాయకులను ఆదేశించారు. అలాగే చింతల పాళెంలో అవెన్యూ ప్లాంటేషన్ల పనులు చేయకుం డానే నిధులు స్వాహా చేసినట్లు వచ్చిన ఫిర్యాదు మేరకు అక్కడ కూడా విచారణ చేశారు. మొక్క లను పరిశీలించారు. ఈ విషయమై అంబుడ్స్‌మన్ మాట్లాడుతూ అవెన్యూ ప్లాంటేషన్‌పై వచ్చిన ఫిర్యాదుపై పలుసార్లు ఏపీడీని విచారించామని, ఈ విషయమై ఇంకా పరిశీలించాల్సి ఉందన్నారు. సోషల్ ఆడిట్ రిపోర్టులు కూడా పరిశీలించిన అనంతరం చర్యలు తీసుకుంటామని ఆయన వివరించారు.



కేసీ గోపవరంలో విచారణ చేస్తున్న జిల్లా అంబుడ్స్‌మన్ వెంకటరెడ్డి

విద్యుదాఘాతానికి ఎండీయూ ఆపరేటర్ మృతి

వరికుంటపాడు, మార్చి 27: మండలంలోని తూర్పు బోయమడగలలో విద్యుదాఘాతానికి గురై ఎండీయూ వాహన డ్రైవర్ సోమవరపు పెదనాగూర్(47) మృత్యువాత పడ్డాడు. ఈ సంఘటన బుధవారం రాత్రి చోటుచేసుకొంది. పోలీసుల కథనం మేరకు, పెదనాగూరు వాహన డ్రైవర్‌తోపాటు బస్టాండ్ సెంటర్‌లో టిఫిన్ దుకాణం నిర్వహిస్తూ జీవిస్తున్నాడు. రోజు మాదిరిగానే ఇంట్లోని పిండిమిల్లులో టిఫిన్‌కు పిండి వేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు కలరు. కాగా సమాచారం అందుకున్న పోలీసులు సంఘ టనా స్థలానికి చేరుకొని మృతదేహన్ని పరిశీలించి, కేసు దర్యా ప్తు చేస్తున్నారు.



పెదనాగూర్ మృతదేహం

హత్య చేసి పూడ్చిపెట్టిన మృతదేహం వెలికితీత

- ఘటనా స్థలంలోనే పోస్టుమార్టం



బిడ్డలతో రోదిస్తున్న మృతుడి భార్య మీనా



కాటంగారి గోపాల్ (ఫైల్)

కావలి రూరల్, మార్చి 27 : కావలి మండలం పెదరా ముడుపాలెంలో హత్య చేసి కాల్చి పూడ్చి పెట్టిన మృతదేహాన్ని బుధవారం వెలికి తీశారు. ఘటనా స్థలంలోనే పోస్టు మార్టం నిర్వహించారు. వివరాల మేరకు... గ్రామానికి చెందిన కాటంగారి గోపాల్(26) ఈనెల 19న కొందరు స్నేహితులతో కలసి బయటకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. అయితే కుటుంబ సభ్యులు అతని కోసం గాలించి ఫలితం లేకపోవడంతో బోటుకు వెళ్లి ఉంటాడని భావించి సహచరులను సైతం విచారించారు. అయితే అతని ఇంటి సమీపంలో ఉండే అతని స్నేహితుడు యగ్గర్ ప్రవర్తన అనుమానాస్పదంగా ఉండడంతో గ్రామస్థులు అతన్ని అనుమానించసాగారు. ఈ క్రమంలో గ్రామానికి చెందిన గోవిందు అనే వ్యక్తి యగ్గర్ ఇంటికి వెళ్తుండగా అతని తల్లిదండ్రులు మా ఇంటికి రావద్దు వెళ్లిపో అని చెప్పడంతో వారి అనుమానం మరింత బలపడింది. దీంతో మంగళవారం సాయంత్రం గ్రామస్థులు యగ్గర్ ఇంటి పరిసరాలు పరిశీలించగా మట్టి తవ్వి కప్పిపెట్టిన ఆనవాళ్లు, ఆ ప్రదేశంలో బ్లీచింగ్ కనిపించడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని విచారించి వెళ్లారు. ఈ నేపథ్యంలో యగ్గర్, అతని తల్లి మంగమ్మ పరారయ్యారు. కాగా బుధవారం డీఎస్పీ వెంకటరమణ, సీఐ శ్రీనివాసరావులు సంఘనా స్థలాన్ని పరిశీలించారు. తహసీల్దారు మహేష్ సమక్షంలో పూడ్చిన మృతదేహాన్ని వెలికితీశారు. గుర్తుపట్టలేని విధంగా కాలిపోయి దుర్వాసనతో ఉన్న మృతదేహాన్ని ఇటీవల కనిపించకుండా పోయిన కాటంగారి గోపాల్(26)గా గ్రామస్థులు, కుటుంబ సభ్యులు అనుమానిస్తున్నారు. మృతదేహం ఆనవాళ్లు లేకపోవడంతో డిఎన్ఏ పరీక్షలు అనంతరం మృతుడు ఎవరని నిర్ధారించనున్నారు. మృతదేహానికి నెల్లూరు ఏసీఎస్ఆర్ మెడికల్ కళాశాల డాక్టర్ వెంకటేశ్వర్లు బృందం పోస్టుమార్టం నిర్వహించారు. మృతదేహాన్ని గోపాల్ కుటుంబ సభ్యులకు అప్పగించారు. కాగా లైంగిక కారణాల వల్ల హత్యకు దారి తీసి ఉండవచ్చని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మృతుడికి భార్య మీనా, ఇద్దరు కుమారులు ఉన్నారు. రూరల్ సీఐ శ్రీనివాసరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

చికెన్ ధరలు

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్

	కిలో
బాయిలర్ లైవ్	142
లేయర్ లైవ్	73
స్కిన్ చికెన్	250
స్కిన్‌లెస్	278
లేయర్	125

బంగారం, వెండి ధరలు

బంగారం (22 క్యారెట్లు)

ఒక గ్రాము ధర	రూ. 6360
వెండి కిలో ధర	రూ. 76,400
వెండి ఒక గ్రాము	రూ. 78.40

ధాన్యానికి న్యాయమైన ధర వచ్చేలా చూడండి

- జేసీకి రైతుల సంఘాల సమాఖ్య వినతి



జేసీకి వినతిపత్రం అందచేస్తున్న కోటిరెడ్డి

నెల్లూరు (హరనాథపురం), మార్చి 27 : జిల్లాలో మొదటి పంటకు సంబంధించి రైతుల చేతికం దిన ధాన్యానికి వారం రోజుల నుంచి మంచి ధర లభించటం లేదని, న్యాయమైన ధర వచ్చేలా చర్యలు తీసుకోవా లని రైతు సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు చిరసాని కోటిరెడ్డి జాయింట్ కలెక్టర్ సేతు మధవన్‌కు బుధవారం వినతిపత్రం సమర్పించారు. బీపీటీ, ఆర్ ఎన్ఆర్, కేఎన్ఎం తదితర వరి రకాలను రైతులు సాగు చేశారన్నారు. వీటికి వారం రోజుల వరకు బయట మార్కెట్‌లో పుట్టి రూ.24వేల నుంచి రూ. 24500 దాకా ధర వచ్చిం దని చెప్పారు. కానీ, ప్రస్తుతం కేఎన్ఎం రకాన్ని పుట్టి ధర రూ.20వేలకు తగ్గించి కొనుగోలు చేస్తున్నార న్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉండటంతో వ్యాపారస్తులు, ఇతర జిల్లాల వారిని అడ్డుకొంటున్నారని ఫిర్యాదు చేశారు. దీనిపై తగు విచారణ జరిపి కర్షకులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య ఉపాధ్యక్షుడు ఏవీఆర్ నాయుడు పాల్గొన్నారు.

మంత్రి వెంట ప్రచారంలో పాల్గొన్న ఇద్దరు వలంటీర్లు, ఫీల్ట్ అసిస్టెంటుపై వేటు

- విధుల నుంచి తొలగింపు



మంత్రి కాకాణి పక్కన నిలబడి ఉన్న ఫీల్ట్ అసిస్టెంట్

తోటపల్లి గూడూరు, మార్చి 27: ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఇద్దరు వలం టీర్లు, ఫీల్డ్ అసిస్టెంట్‌పై ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఓబులేసు వేటు వేశారు. ఈమేరకు బుధవారం ఆర్వో ఓబులేసు మాట్లాడుతూ మండలం లో మంగళవారం రాత్రి మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో ముంగల దొరువు గ్రామంలో ఉపాధి హామీ పనుల్లో ఫీల్డ్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న కోసేటి రాజు, సౌత్‌ఆములూరులో సచివాలయం పరిధిలో వలంటీర్లుగా పనిచేస్తున్న నంబూరు దామోదర్, నిమ్మల శ్రీహరిని విధుల నుంచి తొలగించి వారిపై కేసు నమోదు చేసినట్లు ఆర్వో తెలిపారు.

కావలి ఏరియా వైద్యశాల ఇన్‌చార్జి సూపరింటెండెంట్‌పై విచారణ

కావలి, మార్చి 26: కావలి ఏరియా వైద్యశాల ఇన్‌చార్జి సూపరింటెండెంట్ కే.సుబ్బారెడ్డిపై బుధవారం ప్రాంతీయ ఆసుపత్రుల జిల్లా కోఆర్డినేటర్ ఎన్.రమేష్‌నాథ్ తన బృందంతో వచ్చి విచారణ చేపట్టారు. సుబ్బారెడ్డి ఇన్‌చార్జి బాధ్యతలు తీసుకున్న అనంతరం ఎన్నికల కోడ్ అమలులో ఉండగా ఓ యూట్యూబ్ చానల్‌కు కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిని ప్రశంసిస్తూ ఇంటర్వ్యూ ఇచ్చారు. దీంతో దానిపై ఎన్నికల అధికారులకు ఫిర్యాదులు వెళ్లటంతో దానికి ఆయన పాత ఇంటర్వ్యూ అని లిఖిత పూర్వకంగా వివరణ ఇచ్చారు. అయితే మళ్లీ దానిపై మరికొన్ని ఫిర్యాదులు వెళ్లడంతో ఉన్నతాధికారులు సమగ్ర విచారణకు ఆదేశించారు. దీంతో డీసీ కావలి ఏరియా వైద్యశాలకు వచ్చి ఇన్‌చార్జి సూపరింటెండెంట్‌ను, ఇతరులను సమగ్రంగా విచారించారు.

రోడ్డు ప్రమాదంలో మున్సిపల్ కార్మికుడి మృతి



ఏడుకొండలు మృతదేహం

కావలి రూరల్, మార్చి 27: మోటారు సైకిల్‌కు అడ్డువచ్చిన గేదెను తప్పించబోయి అదుపుతప్పి కిందపడి తీవ్రగాయాలై మున్సిపల్ కార్మికుడు పరుసు ఏడుకొండలు (35) మృతి చెందాడు. పోలీసుల కథనం మేరకు.. గౌరవరం ఎస్టీ కాలనీకి చెందిన ఏడుకొండలు మున్సిపల్ కార్మికుడిగా పనిచేస్తూ భార్య పిల్లలతో కావలిలో నివాసముంటున్నాడు. బుధవారం గౌరవరంలో ఉంటున్న తల్లి రంగమ్మ వద్దకు వచ్చిన ఏడుకొండలు తిరిగి మోటారు సైకిల్‌పై గౌరవరం జాతీయ రహదారి సర్వీస్ రోడ్డులో కావలి వెళ్తుండగా అకస్మాత్తుగా వచ్చిన గేదెను తప్పించబోయి అదుపుతప్పి రోడ్డు ప్రక్కన పంట పొలాల్లో పడిపోయాడు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు. రూరల్ ఎస్ఐ రహమతుల్లా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

రూ.9.75 లక్షల స్వాధీనం

నెల్లూరు(క్రైం): నెల్లూరులోని తడికల బజారు సెంటర్‌లో బిల్లులు లేకుండా తరలిస్తున్న రూ.9.75 లక్షల నగదును నవాబుపేట పోలీసులు బుధవారం స్వాధీనం చేసుకున్నారు. తదుపరి విచారణ నిమిత్తం ఆ నగదును ట్రెజరీకి అప్పగించారు. ఎన్నికల నేపథ్యంలో ఫ్లైయింగ్ స్క్వాడ్ టీమ్ అధికారి దామోదర్, నవాబుపేట పోలీసు స్టేషన్ ఎస్ఐ సీహెచ్ చంద్రవతి, సిబ్బంది తడికలబజారు సెంటర్‌లో వాహనాలను తనిఖీ చేయసాగారు. పప్పులవీధికి చెందిన వినోద్‌కుమార్ రూ.9.75 లక్షలు తరలిస్తుండగా స్వాధీనం చేసుకున్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నప్పుడు రూ.50 వేల కంటే ఎక్కువ మొత్తాన్ని తగిన పత్రాలు లేకుండా తరలించకూడదని తెలియజేశారు.

తక్కువకు కొనుగోలు చేస్తే కఠిన చర్యలు

జిల్లా వ్యవసాయాధికారి సత్యవాణి

వ్యవసాయ ఉత్పత్తులను మద్దతు ధరకే కొనాలి



సమీక్షలో మాట్లాడుతున్న డీఏవో సత్యవాణి

నెల్లూరు (వ్యవసాయం), మార్చి 27 : వ్యవసాయ ఉత్పత్తులను ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకే వ్యాపారులు కొనుగోలు చేయాలని జిల్లా వ్యవసాయాధికారి (డీఏఓ) పి.సత్యవాణి స్పష్టం చేశారు. నెల్లూరులోని జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయంలో బుధవారం వ్యవసాయ ఉత్పత్తుల ధరల పర్యవేక్షణ కమిటీ సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డీఏవో మాట్లాడుతూ మద్దతు ధరకంటే తక్కువకు కొనుగోలు చేసిన వారితోపాటు అందుకు కారణమైన వ్యక్తులు, దళారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వరి పుట్టికి (850 కేజీలు) రూ.18725, శనగ క్వింటంకు రూ.5440, జొన్నకు రూ.3180, వేరుశనగకు రూ.6377 రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినట్లు తెలిపారు. వరికి మార్కెట్‌లో మంచి ధర పలుకుతోందని మద్దతు ధరకంటే ఎక్కువగా రూ.22వేల నుంచి 24వేల వరకు వ్యాపారుల కొనుగోలు చేస్తున్నారన్నారు. శనగ పంటను కూడా క్వింటం రూ.7-8వేల వరకు, వేరుశనగ నాణ్యతను బట్టి రూ.7-7500 వరకు కొనుగోలు చేస్తున్నారని కనీస మద్దతు ధరకంటే అధికమని చెప్పారు. వ్యవసాయ ఉత్పత్తుల ధరలను ప్రతిరోజూ పర్యవేక్షిస్తున్నామని, ఎక్కడైనా మద్దతు ధరకంటే తక్కువ పలుకుతుంటే ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేయడం జరుగుతుందని చెప్పారు. ఈ సమావేశంలో వ్యవసాయశాఖ ఏడీ నర్సోజీరావు, శేషగిరి, మార్కెటింగ్, సివిల్ సప్లయీస్, ఏపీ మార్క్‌ఫెడ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

కూతురి ఇంట్లో తల్లి దారుణహత్య

- పరారీలో కుమార్తె, మరో వ్యక్తి



రక్తపుమడుగులో మస్తానమ్మ మృతదేహం



మస్తానమ్మ (ఫైల్)

నెల్లూరు రూరల్, మార్చి 27 : కుమార్తె ఇంట్లో తల్లి అత్యంత దారుణంగా హత్యకు గురైంది. ఈ ఘటన నెల్లూరులోని నవలాకులతోట విఘ్నేశ్వర నగర్‌లో బుధవారం చోటు చేసుకుంది. మృతురాలిని వైసీపీ నాయకురాలు, మాజీ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్ ముఖ్య అనుచరురాలు మస్తాన మ్మగా గుర్తించారు. రూరల్ పోలీసులు, స్థానికుల కథనం, సేకరించిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. నెల్లూరులోని కిసాన్‌నగర్ వద్దనున్న వేణుగోపాల్‌నగర్‌లో నాగూరు ఆదిశేషయ్య, మస్తానమ్మ (48) దంపతులు నివసి స్తున్నారు. వీరికి వెంకటేష్, సునీత, దివ్య సంతానం. సునీ తకు భర్తతో విభేదాలు రావడంతో కొన్నేళ్లుగా ఇద్దరు పిల్ల లతో కలిసి సత్యనారాయణ పురంలో కాపురం ఉండేది. తాజాగా నవలాకులతోట విఘ్నేశ్వరనగర్‌కు మారింది. అయితే సత్యనారాయణపురంలోని నెల్లూరు చంటి అనే వ్యక్తితో ఆమెకు కొన్నేళ్లుగా సన్నిహిత సంబంధాలున్నాయి. కాగా, బుధవారం చంటి తన స్నేహితుడితో కలిసి మస్తాన మ్మను కారులో ఎక్కించుకుని విఘ్నేశ్వరనగర్‌కు వచ్చాడు. వారు సునీత ఇంట్లోకి వెళ్లారు. అక్కడ ఏం జరిగిందో తెలియదుకానీ కాసేపటికి చంటి, మరో వ్యక్తి సునీతను తీసుకుని బయటకు వెళ్లిపోయారు. స్థానికులు ఇంట్లో గమనించగా మస్తానమ్మ దారుణంగా హత్యకు గురై ఉంది. దీంతో పోలీసులకు సమాచారం అందించారు. మస్తాన మ్మను కత్తితో పీక కోసి హత్యచేసినట్లు గుర్తించిన పోలీ సులు మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ మారుతీకృష్ణ తెలిపారు. కాగా, చంటి కూడా వైసీపీలో కొనసాగుతున్నట్లు సమాచారం. సునీత, చంటి మధ్య ఇటీవల ఘర్షణ జరగ్గా నవా బుపేట పోలీసుల వద్ద పంచాయితీ నడుస్తున్నట్లు స్థానికులు వెల్లడించారు. ఇదిలా ఉండగా సునీత, చంటిల మధ్య సంబంధాన్ని ఇటీవల మస్తానమ్మ ప్రశ్నించినట్లు తెలిసింది.

జిల్లా పోలీసులకు డీజీపీ అవార్డులు




నెల్లూరు నగర డీఎస్పీ శ్రీనివాసరెడ్డిని సన్మానిస్తున్న సిబ్బంది

నెల్లూరు(క్రైం), మార్చి 27: పోలీసుశాఖలో 2022 సంవత్సరంలో ఉత్తమ సేవలందించిన పోలీసు అధికారులు, సిబ్బందికి బుధవారం డీజీపీ అవార్డులను ప్రకటించారు. జిల్లా ఎస్పీ డాక్టర్ కే తిరుమలే శ్వరరెడ్డి, సైబర్ సెల్ హెడ్ కానిస్టేబుల్ టీ మధుసూధా కర్‌రావు, ఎస్‌హెచ్‌స్క్వాడ్ హెడ్‌కానిస్టేబుల్ పీ ఆదినారాయణ, ఆత్మకూరు కానిస్టేబుల్ పీచెన్నకేశవరావుకు డీజీపీ సిల్వర్ డిస్కులు ప్రకటించారు. అప్పట్లో తూర్పుగోదావరి జిల్లా డీఎస్పీగా, ప్రస్తుతం నెల్లూరు నగర డీఎస్పీగా ఉన్న డీ శ్రీనివాసరెడ్డి, పీసీఆర్ సీఐ షేక్ షఫీ అహ్మద్, గతంలో పనిచేసిన సీఐ వీ శ్రీరామ్‌కు బ్రాంజ్ డిస్కులు ప్రకటించారు. అలాగే సీసీఎస్, డీఎస్‌బీ, చిన్నబజారు ఏఎస్ఐలు జే వెంకయ్య, ఎం సుబ్రహ్మణ్యం, జీ శ్రీహరి, సైదాపురం, డీటీసీ హెడ్‌కానిస్టేబుళ్లు ఆర్ గణేష్, షేక్ జిలానీ, ఎం మధుసూదనరావు, సీహెచ్ సుధాకర్, కానిస్టేబుళ్లు షేక్ అబ్దుల్ ఖాదర్, పీ వీరభద్రయ్య, జీ శ్రీకాంత్‌కు, నెల్లూరు రైల్వే హెడ్‌కానిస్టేబుల్ టీ ప్రభాకర్‌రావుకు కూడా బ్రాంజ్ డిస్కులు ప్రకటించారు. కాగా, డీజీపీ డిస్క్ అవార్డుకు ఎంపికైన నెల్లూరు నగర డీఎస్పీ డీ శ్రీనివాసరెడ్డిని ఆయన కార్యాలయ సిబ్బంది బుధవారం ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.

అధ్వానంగా పంట కాలువలు... ఆందోళనలో ఆయకట్టు రైతులు

వరికుంటపాడు, మార్చి 27: పొన్నెబోయిన చెంచురామయ్య(గండిపాలెం) జలాశయం ఆయకట్టు రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. కూతవేటు దూరంలో రిజర్వాయర్ ఉన్నా రైతులకు సాగునీరు అందని ద్రాక్షగానే మిగిలింది. ఏళ్ల తరబడి ఇదే తంతే కొనసాగుతుండడంతో వరికుంటపాడు, ఉదయగిరి మండలాల రైతులు అయోమయంలో కొట్టుమిట్టాడుతున్నారు. ఈ రిజర్వాయర్ పరిధిలో మొత్తం 16వేల ఎకరాలకు సాగునీరు అందించాల్సి ఉండగా, అందులో ఎడమ కాలువ కింద వరికుంటపాడు మండలం పరిధిలోనే 11వేల ఎకరాలు ఉండడం గమనార్హం. అలాగే కుడి కాలువ కింద ఉదయగిరి, వరికుంటపాడు మండలాలను కలిపి మరో 5వేల ఎకరాల ఆయకట్టు ఉంది. అయితే ప్రధాన కాలువలతోపాటు లింకు కాలువలు అధ్వానంగా మారాయి. పూడికతోపాటు చిల్లచెట్లు మొలిచాయి. దీంతో చెరువులకు నీరందించే పరిస్థితులు లేవు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు దృష్టి సారించి జలాశయం కాలువలను మరమ్మతులు చేయించాలని రైతులు కోరుతున్నారు.


అధ్వానంగా మారిన పంట కాలువ

ప్రశాంతంగా ముగిసిన పది పరీక్షలు : విద్యార్థుల కేరింతలు


సంగం : పరీక్షలు ముగియడంతో పరీక్ష హాలు నుంచి ఆనందంగా బయటకు వస్తున్న విద్యార్థులు


ఉదయగిరి పరీక్ష కేంద్రం నుంచి బయటకు వస్తున్న విద్యార్థులు

ఉదయగిరి, మార్చి 27: మండలంలో బుధవారం పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. గండిపాళెం గురుకుల పాఠశాల, ఉదయగిరి ప్రభుత్వ ఉన్నత, సెయింట్ మేరీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలల పరీక్ష కేంద్రాల్లో ఈనెల 18న పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షలు ముగియడంతో అధికారులు ఊపిరిపీల్చుకొన్నారు. పరీక్షలు ముగియడంతో విద్యార్థులు పరీక్ష కేంద్రాల వద్ద కేరింతలు కొట్టారు.

సంగం : పది పరీక్షలు బుధవారం ముగిశాయి. సంగంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల కళాశాల, స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలల్లో పది పరీక్షలు జరిగాయి. పరీక్షలు ప్రశాంతంగా ముగియడంతో విద్యార్థులు పరీక్ష హాలు నుంచి సంతోషంగా బయటకు వచ్చారు. ఇక ఎవరి ఇళ్లకు వారు వెళ్లనుండడంతో విద్యార్థులు బాధను వ్యక్తం చేశారు.

ఎన్నికల సిబ్బందికి శిక్షణ

ఉదయగిరి, మార్చి 27: ఎన్నికల సిబ్బందికి రెండు రోజులపాటు శిక్షణ నిర్వహించనున్నట్లు నియోజకవర్గ ఎన్నికల అధికారి రాజారమేష్‌ప్రేమ్‌కుమార్ బుధవారం తెలిపారు. ఉదయగిరిలోని మేకపాటి గౌతంరెడ్డి వ్యవసాయ కళాశాలలో గురు, శనివారాల్లో పీవో, ఏపీవోలకు శిక్షణ ఉంటుందన్నారు. నియోజకవర్గంలోని ఎనిమిది మండలాలకు చెందిన పీవో, ఏపీవోలు తప్పనిసరిగా హాజరు కావాలని ఆయన కోరారు.

తపాలా బీమాపై అవగాహన సదస్సు

ఆత్మకూరు, మార్చి 27 : స్థానిక మున్సిపల్ సమావేశ మందిరంలో బుధవారం కమిషనర్ షేక్ ఫజులుల్లా ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు తపాలా శాఖలో బీమా సౌకర్యంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పోస్టల్ ఏఎస్‌పీ అహ్మద్‌హుస్సేన్ మాట్లాడుతూ తపాలా బీమా(జెడ్‌పీపీబీ, జీఏజీ) పాలసీలను గురించి వివరించారు. ఏడాదికి రూ. 755లు చెల్లిస్తే రూ. 15 లక్షల బీమా సౌకర్యం పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జెడ్‌పీపీబీ శాఖ అసిస్టెంట్ మేనేజర్ గిరీష్, పలువురు పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

టీడీపీ కార్యాలయం ప్రారంభం


ప్రారంభోత్సవ పూజల్లో పాల్గొన్న టీడీపీ నాయకులు

ఆత్మకూరు, మార్చి 27 : పట్టణంలోని రవితేజ కల్యాణ మండపంలో బుధవారం నియోజకవర్గ టీడీపీ కార్యాలయాన్ని స్థానిక నేతలు ప్రారంభించారు. పట్టణ అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, పలువురు టీడీపీ నేతలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ దుర్మార్గపాలన ముగింపునకు సమయం ఆసన్నమైందన్నారు. ఆత్మకూరులో ఆనం రామనారాయణరెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుపొందడం ఖాయమన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

ఉదయగిరి రూరల్, మార్చి 27: జాతీయ రహదారి నిర్మాణ పనుల్లో భాగంగా గురువారం ఉదయగిరితోపాటు గన్నేపల్లి, నేలటూరు పంచాయతీల్లో ఉదయం 8 నుంచి 10.30 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఇన్‌చార్జి ట్రాన్స్‌కో ఏఈ ఖుద్దూస్‌బాషా బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

నిరుపయోగంగా మార్కెట్ యార్డు గదులు


నిరుపయోగంగా గదులు

అనంతసాగరం, మార్చి 27: స్థానిక తహసీల్దారు కార్యాలయం సమీపంలో మార్కెట్ యాడ్ ఆధ్వర్యంలో నిర్మించిన గదులు నిరుపయోగంగా ఉన్నాయి. సుమారు 20 ఏళ్ల క్రితం వీటిని నిర్మించి వినియోగంలోకి తీసుకురాకుండానే వదిలేశారు. దీంతో కాంప్లెక్స్‌లోని ఆరు గదులు శిథిలావస్థకు చేరాయి. ఇది ఇలా ఉంటే దుండగులు కొన్ని గదులకు ఉన్న షెట్టర్లను చోరీ చేశారు. అయిన అధికారుల్లో చలనం లేదు. ఇకనైనా వీటిని వినియోగంలోకి తీసుకువస్తే పంచాయతీకి మరింతగా ఆదాయం వచ్చే అవకాశం ఉంది.

విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో కాకర్ల సురేష్


స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించిన కాకర్ల సురేష్

సీతారామపురం, మార్చి 27: మండలంలోని అయ్యవారిపల్లిలో ఉన్న జగన్మాత ఈశ్వరి దేవి ఆలయంలో బుధవారం భ్రమరాంబ సమేత మల్లికార్జునస్వామి, గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్రస్వామి, మహాగణపతి సిద్ధమూర్తి, నాగదేవతలు, నవగ్రహాల ప్రతిష్ఠ వైభవంగా జరిగింది. ఈ ఉత్సవాల్లో ఉదయగిరి టీడీపీ ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్ పాల్గొని స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గొంగటి రఘునాథరెడ్డి,మనోజ్ బాబు, పిడుగు రమేష్, పెద్దగోస్, వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొనారు.

వివాహ వేడుకల్లో కాకర్ల

సీతారామపురం పంచాయతీ పరిధిలోని సంగసానిపల్లెలో బుధవారం జరిగిన టీడీపీ మండల క్లస్టర్ ఇన్‌చార్జి వెంగళశెట్టి వెంకటేశ్వర్లు-చంద్రమ్మ దంపతుల కుమారుడు శ్రీనివాస్ వివాహ వేడుకల్లో టీడీపీ ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్ పాల్గొన్నారు. అనంతరం సీతారామపురం జగనన్న కాలనీలో ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురైన వ్యక్తి కుటుంబాన్ని ఆయన పరామర్శించారు.ఆ కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో కాకర్ల వెంకటసుబ్బరాయుడు, చింతల శ్రీనివాసులు,వెంగళశెట్టి వెంకటయ్య, కప్పా ప్రభాకర్‌రాజు, జాషువా, చెన్నకేశవులు,అబ్రహం, తదితరులు పాల్గొనారు.

రేపు చంద్రబాబు సభ

ఉదయగిరి రూరల్, మార్చి 27: వింజమూరులో శుక్రవారం మాజీ సీఎం చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో ప్రజాగళం సభను నిర్వహించనున్నట్లు నియోజకవర్గ టీడీపీ లీగల్ సెల్ అధ్యక్షుడు సందిరెడ్డి రామారావు బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సభలో నియోజకవర్గంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధికసంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

నేటి ప్రజాగళం సభను విజయవంతం చేయండి

ఏఎస్‌పేట, మార్చి27: ఏఎస్ పేటలో గురువారం సాయంత్రం నాలుగు గంటలకు నిర్వహించే ప్రజాగళం సభను విజయవంతం చేయాలని మండల టీడీపీ అధ్యక్షుడు అబ్బూరి రమేష్‌నాయుడు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఆత్మకూరు టీడీపీ అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి, నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఈ సభలో పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు నంది వివేకానందరెడ్డి, మాధవరెడ్డి,సుధాకర్‌రెడ్డి, ఖాజామియ్య, ఖాదర్‌బాషా పాల్గొన్నారు.

టీడీపీని వీడే ప్రసక్తే లేదు : బొల్లినేని


బొల్లినేనిని సన్మానించిన టీడీపీ నాయకులు

ఉదయగిరి రూరల్, మార్చి 27: తనకు అధిష్ఠానం ఎమ్మెల్యే టికెట్ నిరాకరించడంతో చాలామంది తమతమ పార్టీల్లో చేరాలని ఫోన్లు చేస్తున్నారని, అయితే తాను టీడీపీని వీడే ప్రసక్తే లేదని టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు బొల్లినేని వెంకటరామారావు స్పష్టం చేశారు. బుధవారం రాత్రి స్థానిక చెంచురామయ్య అతిథిగృహంలో కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గంలో గత 14 ఏళ్లుగా తనతోటి ప్రయాణం చేసిన వారిని జీవితంలో మరవనన్నారు. వ్యక్తులు కాదు పార్టీ ముఖ్యమన్నారు. పార్టీ నిర్ణయానికి ప్రతిఒక్కరూ కట్టుబడి ఉండాలన్నారు. అధిష్ఠానం ఎవన్ని నిర్ణయిస్తే వారికి సహకరించాలన్నారు. చంద్రబాబు ఎవరికీ లేనివిధంగా తనకు గౌరవం ఇచ్చారన్నారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో ఎన్‌డీఏ కూటమి విజయఢంకా మోగిస్తుందన్నారు. అనంతరం బొల్లినేనిని నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించి, జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో పార్టీ నేతలు పీ చెంచలబాబు యాదవ్, బయ్యన్న, వెంకటరత్నం, రియాజ్, బొజ్జా నరసింహులు, నల్లిపోగు రాజా, ఓబులరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్లపై వ్యాఖ్యలు అర్థరహితం


విలేకరులతో మాట్లాడుతున్న రాజగోపాల్

దుత్తలూరు (ఉదయగిరి రూరల్), మార్చి 27: వలంటీర్లపై ప్రతిపక్ష నేతలు చంద్రబాబు, పవన్‌కల్యాణ్ చేస్తున్న వ్యాఖ్యలు అర్థరహితమని ఉదయగిరి నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక వైసీపీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. కరోనా సమయంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సంక్షేమ పథకాలతోపాటు ఆరోగ్య సేవలందించిన వలంటీర్ల సేవలు మరువలేనివన్నారు. కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ దొంతిరెడ్డి వాసుదేవరెడ్డి, నాయకులు అభినవ్‌రెడ్డి, ఎల్‌పీ మాలకొండారెడ్డి, కండ్లగుంట వెంకటరెడ్డి, జయసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

● రాష్ట్రాభివృద్ధి జగన్‌కే సాధ్యం

దుత్తలూరు(ఉదయగిరి రూరల్) : రాష్ట్రాభివృద్ధి సీఎం వైఎస్ జగన్‌కే సాధ్యమని నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని బ్రహ్మేశ్వరం, ఏరుకొల్లు పంచాయతీల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ దొంతిరెడ్డి వాసుదేవరెడ్డి, నాయకులు ఎల్‌పీ కొండారెడ్డి, జయసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఖాతాల్లో నగదు జమ అయ్యేనా ?

● రైతులకు తప్పని నిరీక్షణ ● అందని మిచౌంగ్ తుఫాన్ పరిహారం

ఉదయగిరి రూరల్, మార్చి 27: చేసేది గోరంత.. చెప్పుకునేది కొండంతలా ఉంది వైసీపీ ప్రభుత్వం తీరు. తాను బటన్ నొక్కి నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి నగదు జమ చేస్తున్నట్లు సీఎం జగన్ పదేపదే చెబుతున్నారు. వాస్తవానికి నగదు కోసం లబ్ధిదారులకు నిరీక్షణ తప్పడంలేదు. ఉదాహరణకు మిచౌంగ్ నష్టపరిహారమే. ప్రకృతి వైపరీత్యాలతో వాటిల్లిన పంట నష్టానికి ఆ సీజన్ ముగిసేలోపే పరిహారం అందిస్తామంటూ జగన్ డప్పు కొట్టారు. ప్రచార ఆర్భాటం తప్ప మిచౌంగ్ తుఫాన్ బాధితులకు నేటికీ సాయం అందలేదు.

ఎన్నికల ముందు ఇవ్వడానికేనా...? : సార్వత్రిక ఎన్నికల వేళ రైతులకు పంట నష్ట పరిహారం పంపిణీకి హడావిడి చేశారు. సీఎం జగన్ పంట నష్ట పరిహారం ప్రకటించారు. రైతు ఖాతాల్లోకి వేస్తున్నామని ఈనెల 6న బటన్ నొక్కారు. జిల్లాలో 2023 ఖరీఫ్, రబీ సీజన్‌లలో వర్షాభావం, మిచౌంగ్ తుఫాన్ వల్ల ఉద్యానవన పంటల రైతులు 3,833 మందికి రూ.2.32 కోట్లు, పంటలు దెబ్బతిన్న 425 మంది రైతులకు రూ.33 లక్షలు పెట్టుబడి సాయం అందించారు. బటన్ నొక్కి రోజులు గడుస్తున్నా రైతుల ఖాతాల్లో పరిహారానికి సంబంధించిన నగదు పడకపోవడంతో వారు నిరీక్షిస్తున్నారు.

కావలి

కందుకూరు, ఆత్మకూరు, ఉదయగిరి

తాగునీటి పైపులైన్ లీక్

● రోడ్డుపై నిలిచిన నీరు ● అవస్థల్లో ప్రజలు, వాహనదారులు


మొగిలిచెర్లలో ఎస్సీ కాలనీలో పైపులైన్ లీకై రోడ్డుపై నిలిచిన నీరు

లింగసముద్రం, మార్చి 27: మండలంలోని మొగిలిచెర్ల ఆదిఆంధ్ర కాలనీలోని పాఠశాల ఎదురుగా ఉన్న మంచినీటి పైపులైన్ లీకై నీరు వృథాగా పోతోంది. ఈ నీరు రోడ్డుపై నిలిచి మడుగులా మారింది. దీంతో ప్రజలు, పాదచారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత కొద్ది రోజుల నుంచి పైపులైన్ లీకై దోమలకు నిలయంగా మారినా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. అంతేకాక ఈ రోడ్డు మీదుగా దత్తాత్రేయస్వామి దేవాలయానికి ప్రతినిత్యం బస్సులు, వాహనాలు వెళుతుంటాయి. ఆ సమయంలో నీరు రోడ్డు పక్కనే వెళ్లే వారిపై వెదజల్లుతోంది. సంబంధిత అధికారులు స్పందించి లీకేజీని అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.

టీడీపీతోనే మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు

● ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర


మాట్లాడుతున్న బీద రవిచంద్ర

కావలి, మార్చి 27: మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపింది టీడీపీ ప్రభుత్వం మాత్రమేనని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర తెలిపారు. ముసునూరులోని టీడీపీ కార్యాలయంలో బుధవారం టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డిని బోగోలు మండలం చెన్నారాయునిపాలెం పంచాయతీలోని పలు గ్రామాల మత్స్యకారులు బీద రవిచంద్ర సమక్షంలో కలిసి మద్దతు తెలిపారు. బీద మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో అధికారులు మత్స్యకారులను ఇబ్బందులు పెట్టారిని, టీడీపీ ప్రభుత్వంలో ఏనాడైనా ఇలాంటి పరిస్థితి లేదన్నారు. అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడిని చేసుకుంటేనే రాష్ట్రం అభివృద్ధితోపాటు యువతకు ఉపాధి లభిస్తోందన్నారు. కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ పదేళ్ల వైసీపీలో ఉండి అనేక ఇబ్బందులు పడ్డానని, సామాన్య కార్యకర్తకన్నా ఘోరంగా అవమానించారన్నారు. స్వేచ్ఛ, స్వాతంత్ర్యం అనేవి వైసీపీలో ఉండవని అరాచకం, అవినీతి దోపిడీలే ఉంటాయన్నారు. టీడీపీ నేత మాలేపాటి సుబ్బానాయుడు మాట్లాడుతూ వైసీపీ పాలనలో కావలిలో దోపిడీలు, అరాచకాలు అడ్డులేకుండా పోయాయని, ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టారన్నారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు బీద గిరిధర్, కండ్లగుంట మధుబాబునాయుడు, పలగాటి శ్రీనివాసులు రెడ్డి, మాలేపాటి నాగేశ్వరరావు, కొండూరు పోలిశెట్టి తదితరులు పాల్గొన్నారు.

18వ వార్డులో ఎన్నికల ప్రచారం

పట్టణంలోని 18వ వార్డులో టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి ఆవార్డు ఇన్‌చార్జి శానం హరి, క్లస్టర్ ఇన్‌చార్జి మన్నవ రవిచంద్ర ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. బాబు షూరిటీ. భవిష్యత్తు గ్యారెంటీ పేరిట అమలు చేయబోయే సూపర్ సిక్స్ పథకాల గురించి, వాటివలన కలుగు ప్రయోజనాల గురించి వివరించారు.

చలివేంద్రం ప్రారంభం

19వ వార్డులో అమీర్‌ఖాన్ తన తల్లి అజిజున్నీసా పేరు మీద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆ వార్డు ఇన్‌చార్జి ఏగూరి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వినాశనానికే బ్రాహ్మణులపై వైసీపీ దాడులు


మాట్లాడుతున్న బ్రాహ్మణసంఘం నేతలు

కావలి, మార్చి 27: వైసీపీ వినాశనానికే ఆలయాల్లో పూజలు చేసే బ్రాహ్మణులపై వైసీపీ నాయకులు దాడులు చేస్తున్నారని బ్రాహ్మణ సంఘం నాయకులు పేర్కొన్నారు. కావలి టీడీపీ కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో బ్రాహ్మణ సంఘం నాయకులు బిట్రగుంట శివప్రసాద్, వెంకటశేషయ్య, టంగుటూరి ప్రకాష్‌రావు, శేషగిరిరావులు మాట్లాడారు. 5 ఏళ్ల వైసీపీ ప్రభుత్వంలో బ్రాహణులపై దాడులు జరుగతూనే ఉన్నాయన్నారు. పాలతో అభిషేకం సరిగా చేయలేదని కాకినాడలోని శివాలయంలో ఒక బ్రాహ్మణుడిపై వైసీపీ నాయకులు దాడి చేయడాన్ని ఖండించారు. వైసీపీ ప్రభుత్వంలో జరుగుతున్న ఈ దాడులకు జగన్ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. వైసీపీని ఓడించడానికి బ్రాహ్మణులందరూ కంకణం కట్టుకుని 2024 ఎన్నికల్లో వైసీపీ ఓడిపోవాలని ప్రతి గుడిలో పూజలు చేయనున్నట్లు తెలిపారు. బ్రాహ్మణుల ఐక్యతను, బ్రాహ్మణ కార్పొరేషన్‌ను కాపాడుకోవటానికి బ్రాహ్మణులకు టీడీపీ సహకరిస్తుందన్నారు. రాష్ట్రంలోని బ్రాహ్మణులందరూ చంద్రబాబునాయుడిని ముఖ్యమంత్రిగా చేసుకునే విధంగా టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థుల గెలుపుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు.

టీడీపీ అభ్యర్థులను ఆదరించండి


ఇంటింటా ప్రచారంలో బీద గిరిధర్, తదితరులు

అల్లూరు, మార్చి 27 : సైకిల్ గుర్తుకు ఓటేస్తే భవిష్యత్తుకు ఓటేసినట్టని, ఈ విషయమాన్ని ప్రజలు గుర్తించి టీడీపీని ఆదరించాలని ఆ పార్టీ నెల్లూరు పార్లమెంటు ఉపాధ్యక్షుడు బీద గిరిధర్ కోరారు. బుధవారం ఆయన అల్లూరు పట్టణ పరిధిలోని అల్లూరుపేటలోని 10వ వార్డు, గాలిదిబ్బలు, నాగులదేవిగుంట, చుక్కవానిదిబ్బ, గుడివాడిగుంట తదితర ప్రాంతాల్లో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. నెల్లూరు పార్లమెంటు అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కావలి ఎమ్మెల్యే అభ్యర్థిగా కావ్య కృష్ణారెడ్డిల వి.యానికి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణచైతన్య, బండి శ్రీనివాసులు రెడ్డి, నీలపరెడ్డి హరీష్‌రెడ్డి, పలగాటి శ్రీనివాసులు రెడ్డి, అరగల రమణయ్య, అనూరాధ, యేటూరు దయాకర్ రెడ్డి, మేడా శ్రావణ్‌కుమార్‌రెడ్డి, పెనుమల్లి శ్రీనివాసులురెడ్డి, మేడా కృష్ణారెడ్డి, మేడా శ్రీనివాసులురెడ్డి, బిట్రగుంట చైతన్య, జనసేన పార్టీ మండలాధ్యక్షుడు కారుమంచి కార్తీక్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ నేత సుబ్బారెడ్డి టీడీపీలో చేరిక


సుబ్బారెడ్డితో వేమిరెడ్డి

ఉలవపాడు, మార్చి 27 : ఉలవపాడుకు చెందిన వైసీపీ నాయకుడు, మాజీ జడ్పీటీసీ భర్త మల్లవరపు సుబ్బారెడ్డి బుధవారం నెల్లూరులోని టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి నివాసంలో టీడీపీలో చేశారు. ఆయనకు వేమిరెడ్డి పార్టీ కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కందుకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావుల గెలుపు కోసం నావంతు కృషి చేస్తానని తెలిపారు.

కలుగోళమ్మకు పూజలతో ప్రచారానికి శ్రీకారం


కళుగోళమ్మకు పూజలు చేస్తున్న పసుపులేటి

కావలిటౌన్, మార్చి 27: కావలి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఇండిపెండింట్‌గా పోటీ చేయనున్న పీఎస్సార్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు పసుపులేటి సుధాకర్ బుధవారం తన అనుచరులతో కలిసి కళుగోళ శాంభవి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం 12 వార్డు అరుంధతీపాలెంలో ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే రూ.150 కోట్ల సొంత నిధులతో కావలి నియోజకర్గాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి అనుచరులు దావులూరి శ్యామ్‌శసన్, పసుపులేటి వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు గౌడ్, కోట వెంకట్, షేక్ షమి, కంచర్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్ ఎదుట మృతురాలి బంధువుల ఆందోళన


పోలీసు స్టేషన్ వద్ద మృతురాలి బంధువులు

కందుకూరు, మార్చి 27: మండలంలోని మోపాడు సమీపంలో ఆటోను పొగాకు చెక్కుల ట్రాక్టరు ఢీకొన్న ప్రమాదంలో మృతి చెందిన లక్ష్మమ్మ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ మృతురాలి బంధువులు బుధవారం కందుకూరు రూరల్ పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళన చేశారు. ట్రాక్టరు డ్రైవరు నిర్లక్ష్యం వల్లే లక్ష్మమ్మ మృతి చెందడంతో పాటు మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారని, లక్ష్మమ్మ మృతితో ఆమె కుటుంబం అనాథగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. లక్ష్మమ్మ భర్త డయాలసిస్ పేషెంట్ కాగా ఆమె లేకపోవడంతో ఆయన పరిస్థితి దయనీయంగా మారిందని పేర్కొన్నారు. మృతురాలు, గాయపడ్డ వారు నిరుపేదలు అయినప్పటికీ పోలీసులు ట్రాక్టరు డ్రైవరును, యజమానికి ఇబ్బందిలేకుండా ఉండేలా వ్యవహరిస్తున్నారని, తక్షణం బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు.

కొండాపురం-హైదరాబాద్ బస్సును కుదించడంపై ప్రయాణికుల ఆందోళన

లింగసముద్రం, మార్చి 27 : కొండాపురం-హైదరాబాద్ బస్సును లింగసముద్రం వరకు కుదించడంపై ప్రయాణికులు బుధవారం ఒక ప్రకటనలో తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో కందుకూరు డిపో నుంచి లింగసముద్రం మీదుగా కొండాపురం వెళ్లి తిరిగి కందుకూరు చేరుకుని అక్కడి నుంచి హైదరాబాద్ వెళ్లే ఈ బస్సును డిపో అధికారులు ఇటీవల కాలంలో కొండాపురం వెళ్లకుండా లింగసముద్రంలోనే నిలిపి వేస్తున్నారని పేర్కొన్నారు. అంతేగాక లింగసముద్రంలో కూడా బస్టాండ్ వరకు వెళ్లకుండా తిరుమణిశెట్టి కోటయ్య మందిరం వద్దనే నిలిపి వేస్తున్నారని తెలిపారు. దీంతో కొండాపురం, లింగసముద్రం బస్టాండ్‌లో దిగే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతునారని పేర్కొన్నారు. అలాగే కొండాపురం నుంచి హైదరాబాద్ వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అయితే తిరుమణిశెట్టి కోటయ్య మందిరం వద్ద ఈ బస్సులో నిమ్మకాయల బస్తాలు లోడ్ చేసుకుంటూ కొండాపురం వెళ్లడం లేదని వారు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

నలుగురు జూదరుల అరెస్టు

గుడ్లూరు, మార్చి 27 : మండలంలోని తెట్టుకు సమీపంలోని మామిడితోటల్లో పేకాట ఆడుతున్న నలుగురిని పోలీసులు బుధవారం అదుపులోకి తీసుకున్నారు. అందిన సమాచారం మేరకు పోలీసులు దాడులు చేసి జూదరులను పట్టుకున్నారు. వారి నుంచి రూ.5040, 4 సెల్ ఫోన్లు, 4 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై లక్ష్మణరావు తెలిపారు. పట్టుపడిన నలుగురుపై కేసు నమోదు చేసి కందుకూరు కోర్టులో హాజరుపరచనున్నట్లు తెలిపారు.

నేడు పీవోలు, ఏపీవోలకు శిక్షణ

కావలి, మార్చి 27: కావలి నియోజకవర్గంలోని ఎన్నికల పీవోలు, ఏపీవోలకు తొలి బ్యాచ్‌కు స్థానిక విశ్వోదయ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం ఉదయం 9.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు శిక్షణ ఉంటుందని కావలి రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో శీనానాయక్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో పీవోలు, ఏపీవోలు 630 మంది ఉన్నారన్నారు. వారిలో సగం మందికి గురువారం, మరో సగం మందికి శుక్రవారం రెండు బ్యాచ్‌లుగా శిక్షణ ఉంటుందని, ఎవరెవరికి ఏరోజో ముందుగా తెలియజేశామన్నారు. ఈ శిక్షణకు ఎవరైనా గైర్హాజరైతే కఠిన చర్యలతోపాటు అవసరమైతే కేసులు కూడా నమోదు చేస్తామన్నారు. ప్రతి ఒక్కరు శిక్షణకు హాజరుకావాలని కోరారు.

2కే 24 క్రీడా పోటీల ప్రారంభం

బిట్రగుంట, మార్చి 27: బోగోలు మండలం కడనూతల ఆర్ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల్లో 2కె24 క్రీడలు బుధవారం ప్రారంభమయ్యాయి. ముఖ్యఅతిథిగా జేబీ కళాశాల పీడీ డాక్టర్ పీ.ప్రసాద్‌రెడ్డి హాజరై క్రీడలు ప్రారంభించారు. విద్యార్థులకు రన్నింగ్, డిస్కస్‌త్రో, షాట్‌పుట్, త్రో బాల్, జావలిన్‌త్రో వంటి క్రీడలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పీవీఎన్ రెడ్డి, పీఈటీ ఏ.కిరణ్‌కుమార్, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు ధ్వజస్తంభ ప్రతిష్ఠ

బిట్రగుంట, మార్చి 27: బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీ కొత్తూరు గ్రామంలో వెలసి ఉన్న కోదండరామాలయంలో బుధవారం ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. గురువారం ధ్వజస్తంభ ప్రతిష్ఠ, పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

మత్స్యకారులను మోసం చేసిన వైసీపీ

● కోవూరు టీడీపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

విడవలూరు, మార్చి 27: మత్స్యకారుల ను వైసీపీ ప్రభుత్వం నిలువునా మోసం చేసిం దని టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి కోవూరు అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి విమర్శించారు. బుధవారం రామచంద్రాపురం పంచాయతీ పొ న్నపూడి పాతూరులో ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డితో కలిసి ఆమె ప్రచారం చేశారు. తొలుత రామతీర్థంలోని రామలింగేశ్వర స్వా మికి ప్రత్యేక పూజలు చేసిన వేమిరెడ్డి దంప తులు అనంతరం రామచంద్రాపురం పంచా యతీలో ప్రచారాన్ని నిర్వహించారు. కాలనీల్లో తిరుగుతూ టీడీపీ మ్యానిఫెస్టోకు సంబంధించి న కరపత్రాలను అందజేశారు. రాష్ట్రం బాగుం డాలంటే చంద్రబాబు నాయుడు అధికారంలోకి రావాలని వారు కోరారు. అనంతరం జరిగిన సమావేశంలో వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాటా డుతూ కోవూరు నియోజకవర్గ మార్పు కోసం, యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెం చేందుకోసం, ప్రతి పేదవారిని ఆదుకునేందుకు ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు చెప్పారు. మత్స్యకా రులకు అవి చేస్తాం, ఇవి చేస్తామని ప్రగాల్భాలు పలికిన కోవూరు ఎమ్మెల్యే ప్రసన్న అధికారంలోని రాగానే మత్స్యసంపదని దోచుకున్నా డని విమర్శించారు. జిల్లాలో నే ఆక్వా రంగానికి గుండె లాంటిదని, కోవూరులో ఆక్వా రంగం తీవ్రమైన సంక్షోభం లో ఉందన్నారు. చంద్రబా బు అధికారంలోనికి రాగానే అన్నదాతకు ఆర్థిక సాయం పేరుతో సంవత్సరానికి రూ.20 వేలు, ఆర్టీసీ బస్సుల్లో మహిళ లకు ఉచిత ప్రయాణం వంటి 6 సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఆవుల వాసు, కల్యాణ్‌రెడ్డి, కొడూరు కమలాకర్ రెడ్డి, బెజవాడ వంశీకృష్ణారెడ్డి, కొమారి ప్రభా కర్, ఎస్.కె. రఫీ, ఆవుల రవీంద్ర, వేగూరు చంద్రారెడ్డి, చిన్నిబాబు పాల్గొన్నారు. కాగా, వేమిరెడ్డి దంపతులు గెలవాలని కోరుతూ ముదివర్తిలో బుధవారం ఎన్నికల ప్రచారం చేపట్టారు. మండల కో ఆప్షన్ సభ్యుడు ఎస్కే రఫీ ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు శరత్ చంద్ర, శ్రీనివాసులురెడ్డి, మిండా సరితా, మాదవి, శైలజ, రాజేశ్వరి ప్రచారంలో పాల్గొన్నారు.

● **బుచ్చిరెడ్డిపాళెం :** నగర పంచాయ తీలోని రెండవ వార్డులో ప్రశాంతిరెడ్డి కుమార్తె నీలిమారెడ్డి, కోడలు ప్రచారం నిర్వహించారు. కౌన్సిలర్ జూగుంట కల్యాణ్, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

తోటపల్లిగూడూరు, మార్చి 27 : సార్వత్రిక ఎన్నికల్లో నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ జంపానీకుమార్ తెలిపారు. బుధవారం పోలీస్‌స్టేషన్‌లో మీడియా సమా వేశం నిర్వహించి మాట్లాడుతూ ఒకసారి కేసు నమోదుచేస్తే ఏ ఎన్నికలు జరిగినా బైండోవర్ చేస్తామన్నారు. చిన్నచెరుకూరు, నరుకూరు, చిం తోపు, కొత్తపాలెం, వరిగొండ, కోడూరు గ్రామా లను సమస్యాత్మక గ్రామాలుగా గుర్తించామని, ఆ గ్రామాలలో అదనపు బలగాలు ఏర్పాటుచేసి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిపిస్తా మని తెలిపారు. గ్రామాల్లో గొడవలు సృష్టించిన వారిపై రౌడీషీట్లు ఓపెన్ చేస్తామని, ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలని ఎస్ఐ కోరారు.

అన్ని రంగాల్లో ఆర్యవైశ్యులు రాణించాలి

పొదలకూరు, మార్చి 27 : ఇటీవల ఆర్య వైశ్య మహాసభ రూరల్ ఆర్యవైశ్య సంఘం అధ్య క్షునిగా ఎన్నికైన పొదలకూరుకు చెందిన అమర్త లూరు చెంచయ్య, వర్కింగ్ సెక్రటరీగా ఎన్నికైన పొట్టి సుధాకర్‌ను వారి నివాసంలో బుధవారం మాజీ మంత్రి టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఘనంగా సన్మా నించారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లా డుతూ ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో రాణించేలా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు ఆకులూరు విజయా, చిట్లూరు సుబ్రహ్మణ్యం, వెంకటేశ్వర్లు, మణిస్వామి, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి కాకాణి దోచుకున్న ప్రతి పైసా కక్కిస్తాం : సోమిరెడ్డి

● కృష్ణపట్నం అక్రమాలపై ప్రత్యేక దర్యాప్తు



కృష్ణపట్నంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి సోమిరెడ్డి

ముత్తుకూరు, మార్చి 27: మంత్రి కాకాణి దోచుకున్న ప్రతి పైసాను తాము అధికారంలో రాగానే కక్కిస్తామని మాజీ మంత్రి, టీడీపీ జాతీయ పొలిట్‌బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. కృష్ణ పట్నంలో బుధవారం వైసీపీని వీడి టీడీపీలో చేరిన ఎంపీటీసీ సభ్యుడు డాక్టర్ బొనిగి ఆనందయ్యను సోమిరెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వా నించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కృష్ణపట్నం అక్రమాలపై ప్రత్యేక బృం దం చేత దర్యాప్తు చేయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర నాయకులు బొమ్మి సురేంద్ర, నాగేంద్రయాదవ్, మండల టీడీపీ అధ్యక్షుడు పల్లంరెడ్డి రామ్మోహన్‌రెడ్డి, ఏకొల్లు కోదండయ్య, రాగాల శివకృష్ణ, మామి డాల శ్రీనివాసులు, బీజేపీ మండల అధ్యక్షుడు సంపత్‌రెడ్డి పాల్గొన్నారు.

150 కుటుంబాలు టీడీపీలో చేరిక

వెంకటాచలం: నెల్లూరులోని వేదాయపాళెం వద్ద ఉన్న సోమిరెడ్డి కార్యాలయంలో బుధవారం మండలంలోని కసుపూరు గ్రామానికి చెందిన వైసీపీ నేత ఆదూరు బద్రీనాథ్ ఆధ్వర్యంలో వైసీపీ వార్డుసభ్యులు బొమ్మి చిన్నబయ్య, తిరువీధి రమేష్, చెరుకూరు మల్లికార్జున్‌తోపాటు కసుపూరు జ్యోతినగర్ యూత్, ఎస్సీ, ఎస్టీ కాలనీల నుండి 150 కుటుంబాలు, చవట పాళెం గ్రామానికి చెందిన వైసీపీ సీనియర్ నేత కుడితిపూడి పెంచల నాయుడు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. కార్యక్రమంలో రాజాయాదవ్, ధనుంజయనాయుడు, రమేష్‌నాయుడు, సాయినాయుడు, మెదర్లమెట్ల కోదండరామనాయుడు, కందిమళ్ల శ్రీనివాసులు నాయుడు పాల్గొన్నారు.

ప్లీజ్...మావయ్యను గెలిపించరూ !

మనుబోలు: ఈ ఎన్నికల్లో తన మామ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలంటూ కోడలు సోమిరెడ్డి శృతిరెడ్డి బుధవారం మ నుబోలులో ప్రచారం నిర్వహించారు. ముందుగా సంగమేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు చేసి ఇంటింటికీ వెళ్ళి కరపత్రాలు అందించి, టీడీపీ సూపర్‌సిక్స్ పథకాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండ లాధ్యక్షుడు గాలి రామకృష్ణారెడ్డి, నాయకులు పచ్చిపాల రామిరెడ్డి, దండు చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

సర్వేపల్లికి పూర్వవైభవం తీసుకొస్తా

పొదలకూరు: కాకాణి అవినీతి, అక్రమాలతో వెనుకబడిన సర్వేపల్లి నియోజకవర్గానికి పూర్వవైభవాన్ని తీసుకొస్తానని సోమిరెడ్డి చంద్రమో హన్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని అయ్యప్పనగర్, శ్రీహరి కా లనీలో వారి కుమారుడు రాజగోపాల్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తలచీరు మస్తాన్‌బాబు, బొద్దులూరి మల్లికార్జున్‌నాయుడు, కలిచేటి ప్రభా కర్‌రెడ్డి, పులిపాటి వెంకటరత్నంనాయుడు, మస్తాన్‌బాషా, అక్కెం సుధా కర్‌రెడ్డి, బక్కయ్యనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

శివాలయం హుండీ లెక్కింపు

పొదలకూరు, మార్చి 27: పట్టణంలోని శివాల యంలో బుధవారం హుండీలను లెక్కించారు. ఆలయ ఈవో కుడారి పెంచలవరప్రసాద్ పర్యవేక్షణలో ఆలయ ఆవరణలోని రామలింగేశ్వరస్వామి హుండీతోపాటు కామా క్షిదేవి, విఘ్నేశ్వరస్వామి హుండీలను లెక్కించారు. ఆల యానికి రూ.75,750 ఆదాయం వచ్చినట్లు ఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కుమారస్వామి, స్వచ్ఛంద కార్యకర్త చొప్పా వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

తాగునీటి పైపులైన్ ధ్వంసం చేసి మురుగు కాలువ నిర్మాణం

● నీటికోసం ప్రజల ఇబ్బందులు

తోటపల్లిగూడూరు, మార్చి 27: స్థానిక వైసీపీ నాయకులు తాగునీటి పైపులైన్ ధ్వంసం చేసి మురికి కాలువ ఏర్పాటుచేయడంతో నీటికోసం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని స్థానిక సర్పంచ్ చేవూరు పద్మావతి ఆవే దన వ్యక్తం చేశారు. వివరాలిలా ఉన్నాయి. కొత్తపాలెం పంచాయతీలో జలజీవన్ మిషన్ నిధులతో గ్రామం మొ త్తం పైప్‌లైన్ ఏర్పాటు చేశారు. కాగా, ఇటీవల స్వర్ణపురి కాలనీలో వైసీపీ నాయకులు తాగునీటి పైప్‌లైన్ తొలగించి మురికి కాలువ నిర్మాణం చేపట్టడంతో కాలనీలో ప్రజలు విమర్శలు చేస్తున్నారు. మురికి కాలువ నిర్మాణం కూడా రోడ్డుకు ఆనుకుని ఉండడంతో వాహన చోదకులు ఇబ్బం దులు పడాల్సివస్తోందని, ఆ కాలనీలో చిన్నపిల్లలు బయ టికి వెళ్తే ఏప్రమాదం సంభవిస్తుందోనని భయపడు తున్నారు. కాగా, తనకు కానీ పంచాయతీ అధికారు లకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండానే పైప్‌లైన్ ధ్వంసం చేసి మురికికాలువలు ఏర్పాటు చేశారని, ఇవి ఎవరికీ ఉపయోగకరంగా లేవని, వైసీపీ నాయకులు ప్రజాధనం వృధా చేశారని, ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని సర్పంచ్ తెలిపారు.

నా బిడ్డను ఆదరించండి : కురుగొండ్ల



చెర్లోపల్లిలో మాట్లాడుతున్న కురుగొండ్ల

రాపూరు(డక్కిలి), మార్చి 27: తనను ఆ దరించినట్లుగానే తన బిడ్డ లక్ష్మీ సాయిప్రియ ను కూడా ఆదరిం చాలని మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ కోరారు. బుధవారం రా పూరు మండలం చెర్లో పల్లిలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి తన బిడ్డకు ఓట్లు వే సి గెలిపించాలని కోరారు. పొరపాటున కూడా వైసీపీకి ఓటు వేయవద్దని విజ్ఞప్తి చేశా రు. యువతను రాజకీయాల్లోకి తీసుకురావాలన్న ఉద్దేశంతోనే చంద్రబాబు నాయుడు త న బిడ్డకు టికెట్ ఇచ్చారని ఆయన చెప్పారు. ప్రజలకు అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమాలను ఎలా అందించాలో ఆమెకు బాగా తెలుసన్నారు. ఆయన వెంట టీడీపీ నాయకులు దందవోలు వెంకటేశ్వర్లురెడ్డి, ఏదోటి కోటేశ్వరనాయుడు, రాఘవరెడ్డి, పచ్చిగళ్ల రత్నయ్య, రమణమ్మ తదితరులు ఉన్నారు.

కనుల పండువగా కోదండరాముడి కల్యాణం



కుంభాభిషేకం కోసం కలశాలతో జలాలను తీసుకెళ్తున్న పండితులు.

బుచ్చిరెడ్డిపాళెం, మార్చి 27: పెద్దూరులో సీతాలక్ష్మణ స మేత కోదండరామస్వామి ఆల యంలో బుధవారం స్వామి, అమ్మవార్లకు మహా కుంభాభిషే కం, కల్యాణ మహోత్సవం కనుల పండువగా జరిగింది. ఉదయం విష్వక్సేన ఆరాధన, పుణ్యాహ వ చనము తదితర కార్యక్రమాల అనంతరం సీతా లక్ష్మణ సమేత కోదండరాముడికి, లక్ష్మీనరసింహస్వామికి, చతుర్భుజలక్ష్మీ, గోదాదేవి, ప్రసన్నాంజనేయ స్వామికి ప్రాణప్రతిష్ఠ చేసి ప్రథమ ఆరాధన చేశారు. అనంతరం కోదండరామస్వామి కల్యాణం నిర్వహించి గ్రామోత్సవం చేశారు. ఈ కార్యక్రమాలలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త దొడ్ల మురళీకృష్ణారెడ్డి, దాతలు, భక్తులు పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేయాలి

పొదలకూరు, మార్చి 27 : ఆంధ్రజ్యోతి దినపత్రికలో 'మేం మారమంతే' అనే శీర్షిక బుధవారం ప్రచురి తమైన కథనానికి స్థానిక ఎంపీడీవో, ఎంసీసీ నోడల్ అధికారి అయిన మహమ్మద్ రఫీ స్పందించారు. వైసీపీ ప్రచారంలో పాల్గొన్న ఆశ వర్కర్లపై మహమ్మదాపురం పీహెచ్‌సీ డాక్టర్‌తో విచారించి వారిపై కేసులు నమోదు చేయాలని పొదలకూరు స్టేషన్ హౌస్ ఆఫీసర్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. దీనిపై ఆ శాఖాధికారులకు, కలెక్టర్‌కు సిఫారుసు చేశామని తెలిపారు.

నేడు మోడేగుంటలో టీడీపీ ఎన్నికల ప్రచారం

కోవూరు, మార్చి 27: మండల పరిధిలోని మోడేగుంట గ్రామంలో గురువారం టీడీపీ పార్లమెంటు అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి, అసెంబ్లీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని ఆ పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు ఇంతా మల్లారెడ్డి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రచారంలో నియోజకవర్గ ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి, జిల్లా నాయకులు పాల్గొంటారని తెలిపారు. ప్రచారంలో మండల పరిధిలోని నాయకులు, కార్యకర్తలు పాల్గొనాల్సిందిగా ఆయన కోరారు.

డంపింగ్ యార్డులో ఇసుక తరలింపు

● నాలుగు నెలల తర్వాత ప్రారంభం



డంపింగ్ యార్డు నుంచి ఇసుకను నింపుకొని బయటకు వస్తున్న టిప్పర్

వెంకటాచలం, మార్చి 27: వెంకటా చలానికి కూతవేటు దూరంలో జాతీయ రహదారికి అనుకొని ఉన్న ఇసుక డంపింగ్ యార్డు గత నాలుగు నెలలకుపైగా మూత పడగా బుధవారం నుండి ఇసుక తరలింపు కొనసాగింది. పదుల సంఖ్యలో ట్రాక్టర్లు, టిప్పర్లలో జేసీబీ సాయంతో ఒక ప్రైవేటు సంస్థ ఇసుకను నింపి ఇతర ప్రాంతాలకు తరలించారు. ఎలక్షన్ కోడ్ అమలులో ఉండగా ఇసుక సరఫరా ప్రభుత్వం కాకుండా ప్రైవేటు సంస్థ ఇసుక అమ్మకాలు ఎలా చేపడుతుందని, ప్రజాసంపదను ప్రైవేటు వ్యక్తులు కొల్లగొడుతున్నారని ప్రతిపక్ష నాయకులు, స్థానికులు బహిరంగంగా విమర్శిస్తున్నారు. దీనిపై సెబ్, మైనింగ్ అధికారులకు వివరణ కోరగా... ఇసుక రిచ్‌లు మూతపడటంతో డంపింగ్ యార్డుల నుండి ఇసుక తరలించేందుకు అనుమతులు ఇచ్చారంటూ సమాధానం చెప్పారు.

నెల్లూరు సిటీ, రూరల్ కోవూరు, సర్వేపల్లి



చిరువ్యాపారితో నారాయణ, వేమిరెడ్డి మాటామంతీ

అభివృద్ధి కోసమే పోటీ..

● వేమిరెడ్డి, పొంగూరు

నెల్లూరు (విద్య), మార్చి 27 : అభివృద్ధే లక్ష్యంగా తాను, వేమిరెడ్డి ఎన్నికల బరిలో ఉన్నామని, ప్రజాసేవకే పరిమితమైన తమ ను ప్రజలు ఆదరించాలని నెల్లూరు నగర టీడీపీ అభ్యర్థి పొంగూరు నారాయణ కోరారు. బాబు ష్యూరిటీ-భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఆయన బుధవారం నగరంలోని 53, 54 డివిజన్లలో ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డితో కలిసి పర్యటించారు. రాష్ట్రాన్ని నాశ నం చేయడానికే జగన్ సిద్ధమయ్యాడని, మళ్లీ వైసీపీ అధికారంలోకి వస్తే రాష్ట్రం మరింత ఇబ్బందులకు గురవుతుందన్నారు. నగరంలో అన్ని అభివృద్ధి పనులు తామే చేశామని వైసీపీ నాయకులు చెప్పు కోవడం విడ్డూరంగా ఉందన్నారు. వేమిరెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి అంటేనే నారాయణ గుర్తుకు వస్తారని, గత ప్రభుత్వంలో ఆయన పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చి నగరంలో ఎన్నో అభివృద్ధి కార్యక్ర మాలు చేపట్టారని చెప్పారు. రానున్న ఎన్నికల్లో ప్రజలంతా తమకు అండగా నిలబడాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా స్థానికులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకు న్నారు. కార్యక్రమంలో నాయకులు జహీర్, సుజాత, సుధీర్, సుధాకర్‌రెడ్డి, మౌలి, ఆలియా, మంజు, శ్రీను, షాజహాన్, రఫీ, షాహిద్, రవికుమార్, ఇబ్రహీం తదితరులు పాల్గొ న్నారు. కాగా, నారాయణ సతీమణి రమాదేవి 16వ డివిజన్‌లో ప్రచా రం నిర్వహించారు. ఎక్కడికి వెళ్లినా నారాయణను గెలిపించుకుంటా మని ప్రజలంతా చెబుతున్నారన్నారు. ఈ కార్యక్ర మంలో మునిసిపల్ మాజీ చైర్‌పర్సన్ తాళ్లపాక అనూరాధ, నాయకులు పాల్గొన్నారు.

జగన్ ప్రభుత్వాన్ని ఓడించాలి

● అబద్ధాలతో ఐదేళ్లు గడిపేశారు : టీడీపీ



మాట్లాడుతున్న మామిడాల మధు పక్కనే రేవతి

నెల్లూరు (వ్యవ సాయం), మార్చి 27 : అబద్ధపు హామీలతో అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన జగన్ ప్రభుత్వాన్ని ఓడించాలని తెలుగు దేశం పార్టీ నగర అధ్యక్షుడు మామి డాల మధు, మహిళాధ్యక్షు రాలు కప్పిర రేవతి పిలుపునిచ్చారు. పార్టీ జిల్లా కార్యాలయంలో బుధ వారం వారు విలేకరులతో మాట్లాడారు. 85 శాతం హామీలను జగన్ నెరవేర్చలేదని విమర్శించారు. మద్యనిషేధం అమలు చేసి ఓట్లడుగు తానని మాటిచ్చి నాసిరకం మద్యంతో 35లక్షల మంది ఆరోగ్యాన్ని నాశనం చేశారని ఆరోపించారు. విద్యుత్ ధరలు తగ్గిస్తా మని, మెగా డీఎస్సీ నిర్వహిస్తా మని, ప్రతి జనవరిలో జాబ్ క్యాలెం డర్ విడుదల చేస్తామని, కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా తీసుకొస్తామని... ఇలా ఎన్నో హామీలిచ్చి మడమ తిప్పారంటూ ఎద్దేవా చేశారు. అబద్ధాలతోనే ఐదేళ్లు గడిపేశా రని అందుకే ఈ ఎన్నికల్లో సైకిల్ గుర్తుకే ఓటెయ్యాలని కోరారు.

కృష్ణా పెన్నా ప్రాంతీయ కమిటీ సభ్యురాలిగా నాగరత్నం



పవన్‌కల్యాణ్‌తో నాగరత్నం

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), మార్చి 27: జిల్లాకు చెందిన జనసేన పార్టీ వీరమహిళ జీ నాగరత్నంను కృష్ణ పెన్నా ప్రాంతీయ కమిటీ సభ్యురాలిగా నియమిస్తూ ఆ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ బుధవారం ప్రకటించారు. ఈ సందర్భంగా నాగరత్నం విజయవాడ లోని పార్టీ కార్యాలయంలో పవన్ కల్యాణ్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఆమె మాట్లాడుతూ ఇచ్చిన పదవికి గుర్తింపు తెచ్చేలా పనిచేస్తానని చెప్పా రు. పదవి రావడానికి సహకరించిన నాగ బాబు, వేములపాటి అజయ్ కుమార్, నెల్లూరు చిరంజీవి యువత నాయకులకు ధన్యవా దాలు తెలుపుతున్నామన్నారు.

ప్రలోభాలకు లోనుకాకుండా ఓటు వేయండి

● వాణిజ్య పన్నుల శాఖ పోస్టర్ ఆవిష్కరణ



వాణిజ్య పన్నుల శాఖ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ హరినారాయణ

నెల్లూరు (హర నాథపురం), మార్చి 27 : త్వరలో జరగ నున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్లు ఎటువంటి ప్రలో భాలకు లోనుకా కుండా వారి ఓటు హక్కును వినియో గించుకోవాలంటూ వాణిజ్య పన్నులశాఖ ప్రత్యేక పోస్టర్ రూపొం దించింది. ఓటర్లను ప్రభావితం చేసే వస్తువులను రవాణా చేయటం, నిల్వ చేయడం చట్టరీత్యా నేరమని ఆ పోస్టర్లలో ముద్రించారు. వీటిని బుధవారం కలెక్టర్ హరినారా యణన్ తన చాంబర్ లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వాణిజ్య పన్నులశాఖ రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ రవీంద్రరెడ్డి, డిప్యూటీ కమిషనర్ దివ్య ప్రత్యూష తదితరులు పాల్గొన్నారు. కాగా, నగరంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహాన్ని బుధవారం కలెక్టర్ సంద ర్శించారు. ఆధునీక రించిన భవనాన్ని పరిశీలించారు. ఎన్నికల నేపథ్యంలో జిల్లాకు విచ్చేసే పరిశీలకుల కోసం అతిథి గృహంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సిబ్బంది కలెక్టర్‌కు వివరిం చారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో లవన్న, డీఎఫ్‌వో చంద్రశేఖర్, డీఎస్‌వో వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

సాయిరెడ్డి నెల్లూరును మింగేయడానికే వచ్చాడు

● కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి



ఎన్నికల ప్రచారంలో శ్రీనివాసులురెడ్డి

నెల్లూరు(క్రైం), మార్చి 27: విశాఖను దోచుకున్న రాజ్యసభ సభ్యుడు విజయసాయి రెడ్డి నెల్లూరును మింగే యడానికే వచ్చాడని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి విమ ర్శించారు. నగరంలోని ఎన్టీఆర్ నగర్‌లో గల మూడు జెండాల సెంటర్‌లో ఆయన బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి నగర ఎమ్మెల్యేగా పొంగూరు నారాయణను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేమిరెడ్డి ప్రభా కర్‌రెడ్డిని, నారాయణను గెలిపిస్తే నెల్లూరు నగరాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దుతారన్నా రు. కేసుల్లో ఏ2గా ఉన్న విజయసాయిరెడ్డిని నెల్లూరు జిల్లా నుంచి తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోడట్టి నాగేంద్ర, రేఖబాబు, దశయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే యువతకు ఉద్యోగాలు

● రూరల్ అభ్యర్థి శ్రీధర్‌రెడ్డి



కోటంరెడ్డిని సత్కరిస్తున్న నాయకులు

నెల్లూరు (వ్యవసాయం), మార్చి 27 : యువతకు ఉద్యోగ వకాశాలు రావా లంటే చంద్రబాబు సీఎం కావాలని తెలుగుదేశం పార్టీ నెల్లూరు రూరల్ అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలోని 18 గ్రామాలకు చెం దిన యువతతో బుధవారం ఆయన కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించా రు. కాగా, కాకుపల్లి గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లుగౌడ్ బుధవారం కోటంరెడ్డి సోద రుల సమక్షంలో టీడీపీలో చేరారు. కొత్తవెల్లంటి గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు, మధు, నివాస్, విజయ్‌కుమార్, సురేంద్ర, బలరాం, పెంచలబాబు కూడా పార్టీలో చేరారు.

గొల్లకందుకూరులో కోటంరెడ్డి కుమార్తెల ప్రచారం

నెల్లూరు రూరల్: రాబోవు ఎన్నికల్లో రూరల్ నియోజక వర్గం నుంచి టీడీపీ అభ్యర్థిగా సైకిల్ గుర్తుపై పోటీ చేస్తున్న తమ తండ్రి కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆయన కుమార్తెలు హైందవి, వైష్ణవి ప్రజలను కోరారు. బుధవారం రూరల్‌లోని గొల్ల కందు కూరులో ఇంటింటా ప్రచారం నిర్వహించి కరపత్రాలను అంద చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పొణక ప్రతిమ, నాయకులు పొణక హరిప్రసాద్‌రెడ్డి, శివకుమార్ రెడ్డి, దయాకర్ రెడ్డి, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రమాదకర ధోరణిలో రాజకీయాలు

● యునైటెడ్ ఫోరమ్స్ ఫర్ డెమోక్రసీ కో కన్వీనర్

నెల్లూరు (సాంస్కృతికం), మార్చి 27 : ప్రస్తుతం రాజకీయాలు ప్రమాదకర ధోరణిలో ఉన్నాయని, ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని యునైటెడ్ ఫోరమ్స్ ఫర్ డెమోక్రసీ కో కన్వీనర్ దాసరి రాజశేఖర్ ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం జర్నలిస్టు భవన్‌లో మేనిఫెస్టో విడుదల చేసి అనంతరం ఫోరమ్ సభ్యులు మీడియాతో మాట్లా డారు. రాష్ట్ర కన్వీనర్ సయ్యద్ నవీద్ అహ్మద్ మాట్లాడుతూ తాము ప్రజా సమస్యలే ఎన్నికల అజెండాగా మేనిఫెస్టో రూపొందించామన్నారు. ఇందులోని అంశాలను రాజ కీయ పార్టీలు వాటి మేనిఫెస్టోలో చేర్చి ప్రజల సమస్యలు పరిష్కరించాలని కోరారు. జాతీయ పార్టీలు ఆంధ్ర ప్రదేశ్ ప్రజలను మోసం చేసి రాష్ట్రాన్ని విభజించాయని, ఈ పదేళ్లలో ధరలు పెరగడం తప్ప అభివృద్ధే లేదన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కన్వీనర్ ఇంతి యాజ్, జిల్లా కన్వీనర్ హరిగోపాల్, హేబల్, జాన్‌బాబు పాల్గొన్నారు.



ది ఆర్యవైశ్య బులియన్ మర్చంట్స్ కల్యాణ మండపంలో అన్నదానం



రంగనాథ,రాజరాజేశ్వరి భక్త మండలి అన్నదానం

రథోత్సవంలో భక్తులకు సేవలు

నెల్లూరు (సాంస్కృతికం) : రంగనాథస్వామి రథోత్సవానికి వేలాదిగా తరలివచ్చిన భక్తుల ఆకలిదప్పులు తీర్చేందుకు పలు సంస్థలు ముందుకు వచ్చాయి. తాగునీరు, మజ్జిగ, పండ్లు, పండ్ల రసాలు, అన్నప్రసాదాలు అందిం చాయి. కాళారెడ్డి సత్రం ఆధ్వర్యంలో తాగునీరు, మజ్జిగ, అన్నప్రసాదాలు పెద్ద ఎత్తున పంపిణీ చేశారు. సత్రం ఈవో దుర్గయ్య, విశ్రాంత ఏసీ రవీంద్రారెడ్డి, ఇన్‌స్పెక్టర్ వెంకట రమణ పాల్గొన్నారు. సంతపేట నాలుగుకాళ్ల మండపం వద్ద శ్రీరంగనాథ భక్త మండలి, శ్రీరాజరాజేశ్వరి భక్త మండళ్ల ఆధ్వర్యంలో భారీగా అన్నప్రసాద వితరణ చేశా రు. పాండురంగ అన్నదాన సమాజం, తూర్పువీధి యాదవ సంఘం, బ్రాహ్మణ యువజన సంఘం, కొంటేటి బ్రదర్స్ సత్యాసాయి మందిరం, రోటరీక్లబ్, లయన్స్ క్లబ్, జిల్లా రైస్ క్యాన్వాసింగ్ ఏజెంట్స్ అసోసియేషన్, ది ఆర్య వైశ్య బులి యన్ మర్చంట్స్ అండ్ పాన్‌బ్రోకర్స్ అసోసియేషన్ తది తర సంస్థలు ప్రసాదాలు, అన్నదానం చేశాయి. నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి పొంగూరు నారాయణ సతీమణి రమాదేవి శెట్టిగుంటరోడ్డులో టీడీపీ శ్రేణులు ఏర్పాటు చేసి అన్నదాన శిబిరాన్ని ప్రారంభించారు. భక్తులకు శీతల పానీయాలు, అన్న ప్రసాదాలు పంపిణీ చేశారు.



రంగ నాయకుల పేటలోని గోపురం వీధిలో భక్తజన సందోహంతో సాగుతున్న శ్రీవారి రథోత్సవం



పుత్తూరు కాపు వీధి కూడలిలో ప్రజాగళం సభకు పోటెత్తిన జనం - టీడీపీ నగరి అసెంబ్లీ అభ్యర్థి గాలి భానుప్రకాష్, చిత్తూరు ఎంపీ అభ్యర్థి ప్రసాదరావులను చూపించి గెలిపించమని కోరుతున్న చంద్రబాబు

జబర్దస్త్ రోజా నగరికి ఏం చేశారు?

- ఎలక్ట్రానిక్ క్లస్టర్‌కు భూములిస్తే నగరి, తిరుపతి ఎమ్మెల్యేలు దోచేశారు
- ఇండస్ట్రియల్ పార్కుకు 1500 ఎకరాలిస్తే ఒక పరిశ్రమైనా పెట్టారా?
- ప్రజాగళం సభలో నిప్పులు చెరిగిన చంద్రబాబు

పుత్తూరు అర్బన్, మార్చి 27 : జబర్దస్త్ ఎమ్మెల్యే నగరి నియోజకవర్గ అభివృద్ధికి ఏమైనా చేశారా అంటూ టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూటిగా ప్రశ్నించారు. బుధవారం సాయంత్రం పుత్తూరులో జరిగిన ప్రజాగళం బహిరంగసభలో ఆయన ప్రసంగిస్తూ వడమాలపేట మండలంలో ఎలక్ట్రానిక్ క్లస్టర్ కోసం గత ప్రభుత్వంలో తాము 150 ఎకరాల భూములు కేటాయిస్తే నగరి, తిరుపతి ఎమ్మెల్యేలు డబ్బు కొట్టేసి పాదిరేడు అరణ్యాన్ని దోచుకున్నారని ఆరోపించారు. విజయపురం మండలంలో ఇండస్ట్రియల్ పార్కు కోసం గతంలో తమ ప్రభుత్వం 1500 ఎకరాల భూములు కేటాయిస్తే ఈ ఐదేళ్లలో కనీసం ఒక పరిశ్రమైనా పెట్టారా? ఒక ఉద్యోగమైనా ఇచ్చారా? అంటూ నిలదీశారు. చెన్నైకి కేవలం 60 కిలోమీటర్ల దూరంలో వున్న ఈ ప్రాంతంలో పారిశ్రామికవాడ ఏర్పాటు చేస్తే చదువుకున్న యువత ఉపాధి కోసం తమిళనాడు వెళ్ళకుండా స్థానికంగానే ఉద్యోగావకాశాలు పొందుతారన్న దూరదృష్టితో భూములు కేటాయిస్తే పరిశ్రమలను రప్పించడంలో వైసీపీ ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే విఫలమయ్యారని దుయ్యబట్టారు. గాలేరు-నగరి సాగునీటి ప్రాజెక్టు పూర్తి చేస్తామని, నగరిలో చేనేత కార్మికులకు 500 యూనిట్లు ఉచితంగా విద్యుత్ అందిస్తామని ఇక్కడి నుంచే హామీ ఇచ్చిన వైఎస్ జగన్ హామీ ఏమైందని ప్రశ్నించారు. గాలేరు-నగరి ప్రాజెక్టు పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయని, వేణుగోపాల సాగర్ ప్రాజెక్టు పనులు ఆగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ పదవి ఇస్తామని ఎమ్మెల్యే తన నుంచీ రూ. 40 లక్షలు తీసుకుని మోసగించారంటూ భువనేశ్వరి అనే అమ్మాయి తన వద్దకు వచ్చి ఆవేదన వ్యక్తం చేసిందని చెబుతూ వైసీపీ మున్సిపల్ కౌన్సిలర్ అయిన భువనేశ్వరిని వాహనంపైకి పిలిపించారు.ఆమెను ప్రజలకు చూపిస్తూ ఇలాంటి ఆడబిడ్డను మోసగించిన వారికి ఓటేస్తారా అంటూ ప్రశ్నించారు. మోసపోయిన ఆడబిడ్డకు అండగా వుంటారా లేదా అని ప్రశ్నించారు. ఇలాంటి ఎమ్మెల్యేలను ప్రోత్సహించిన జగన్‌ను కూడా గుర్తు పెట్టుకోవాలని ప్రజలకు పిలుపిచ్చారు. నగరి నియోజకవర్గంలో ఎక్కడ చూసినా గ్రావెల్ వంటి వనరుల దోపిడీ జరుగుతోందని, నియోజకవర్గమంతా అరాచకం నెలకొన్నదని ఆరోపించారు.

మండుటెండలో సైతం తరలివచ్చిన అశేష జనం

పుత్తూరు పట్టణం కాపు వీధి కూడలిలో నిర్వహించిన ప్రజాగళం బహిరంగసభకు జనం పోటెత్తారు. మిట్టమధ్యాహ్నం మండుటెండలో సైతం మహిళలు, వృద్ధులు, పిల్లలు అనే తేడా లేకుండా పార్టీ కార్యకర్తలతో పాటు సామాన్య జనం కూడా తరలి రావడంతో పట్టణం కిక్కిరిసిపోయింది. జన స్పందన చూసి చంద్రబాబు సంతృప్తి చెందగా స్థానిక టీడీపీ నేతలు సంతోషంతో ఉబ్బితబ్బిబ్బయ్యారు.ప్రజాగళం రోడ్‌షో, సభ విజయవంతం కావడం పట్ల చంద్రబాబు నగరి ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భానుప్రకాష్‌ను ప్రత్యేకంగా అభినందించారు. చంద్రబాబు సభావేదిక మీదకు రాగానే భానుప్రకాష్ ఆయనకు కరవాలం బహూకరించగా, చంద్రబాబు కత్తిని దూసి యుద్ధానికి సిద్ధమని సింబాలిక్‌గా చూపారు. దీంతో కార్యకర్తల ఈలలు, కేకలతో సభా ప్రాంగణం దద్దరిల్లింది.

పేదల మనిషి ముద్దుకృష్ణమ

నగరి నియోజకవర్గం అంటేనే గాలి ముద్దుకృష్ణమ నాయుడు గుర్తుకొస్తారన్నారు చంద్రబాబు . తన మిత్రుడైన ముద్దుకృష్ణమ పేదల మనిషిగా పేరుపడ్డారని కొనియాడారు. నగరిలో చేనేత కార్మికుల సంక్షేమం కోసం ఎన్నోసార్లు తన వద్ద ప్రస్తావించారని గుర్తు చేసుకున్నారు. నగరిలో టెక్స్‌టైల్ ఇండస్ట్రీ వున్నందున దానికి సంబంధించిన పార్కు ఏర్పాటు చేస్తామని తద్వారా యువత స్థానికంగానే ఉద్యోగాలు పొందే పరిస్థితి సృష్టిస్తామన్నారు. చేనేత, మరమగ్గాల కార్మికులకు 500 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ అందిస్తామన్నారు. చేనేత కార్మికులకు మేలు చేసే విధంగా ప్రత్యేక ప్యాకేజీ రూపొందించి అమలు చేస్తామన్నారు. వేణుగోపాల సాగర్ ప్రాజెక్టు పూర్తి చేయించి నగరి నియోజకవర్గంలో ప్రతి ఎకరానికీ సాగునీరందిస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారు. నగరి, పుత్తూరు పట్టణాల్లో ప్రజల దాహార్తి తీర్చడానికి సమ్మర్ స్టోరేజీ ట్యాంకులున్నాయని, అయితే వాటిలోకి నీరు రావడం లేదన్నారు. వాటిని కూడా పూర్తి చేస్తామన్నారు. ఎన్టీఆర్ తిరుమలలో భక్తులకు అన్నదానం ప్రవేశపెట్టారని, అయితే టీటీడీ ఇపుడు దాన్ని సక్రమంగా అమలు చేయడం లేదని ఆరోపించారు. అలాగే తాను సీఎంగా వుండగా స్విమ్స్‌లో ప్రాణదాన పథకం పెట్టానని, దాన్ని నిర్వీర్యం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలోకి రాగానే వాటిని సరిదిద్దుతామన్నారు.నగరి నియోజకవర్గం పుత్తూరులో ప్రజాగళం బహిరంగసభ చూస్తే సీఎం జగన్‌కు మైండ్ బ్లాంక్ అవడం ఖాయమన్నారు. బహిరంగసభలో నగరి టీడీపీ అభ్యర్థి గాలి భానుప్రకాష్, చిత్తూరు ఎంపీ అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ తీర్థం పుచ్చుకున్న వైసీపీ కౌన్సిలర్లు, మున్సిపల్ మాజీ ఛైర్మన్ అంకయ్య

పుత్తూరు మున్సిపాలిటీకి చెందిన ఇద్దరు కౌన్సిలర్లతో పాటు మాజీ ఛైర్మన్ అంకయ్య బుధవారం టీడీపీలో చేరిపోయారు.చంద్రబాబు సమక్షంలో 17వ వార్డు కౌన్సిలర్ భువనేశ్వరి, 11వ వార్డు కౌన్సిలర్ జాన్ కెనడీతో పాటు మున్సిపల్ మాజీ ఛైర్మన్ అంకయ్య, రిటైర్డ్ టీచర్, అంబేడ్కర్ ట్రస్ట్ భవన్ కోశాధికారి కుప్పయ్య తదితరులు నగరి ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భానుప్రకాష్ ఆధ్వర్యంలో వైసీపీని వీడి టీడీపీలో చేరారు. వీరికి చిన్నరాజుకుప్పం హెలిపాడ్ వద్ద చంద్రబాబు టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.



జన్మదినాన శ్రీవారి సేవలో

తిరుమలేశుడిని బుధవారం ఉదయం హీరో రామ్‌చరణ్ తన భార్య ఉపాసన, కుమార్తె క్లీంకారతో కలిసి దర్శించుకున్నారు.పుట్టినరోజును పురస్కరించుకుని తిరుమలకు వచ్చిన ఆయన సుప్రభాత సేవలో పాల్గొన్నారు. రంగనాయక మండపంలో వేదపండితులు ఆశీర్వదించగా, అధికారులు లడ్డూప్రసాదాలు అందజేశారు.

రంజాన్ వేళలు

ఇఫ్తార్ (గురువారం) : సా. 6.27
సహరి (శుక్రవారం) : ఉ. 4.52

తాళపత్ర గ్రంథాల రక్షణను దేశవ్యాప్తం చేయాలి

- సీజేఐ డీవై చంద్రచూడ్ -



తిరుపతి రూరల్, మార్చి 27 : కొన్ని వేల సంవత్సరాల కిందటే మహర్షులు, రుషులు, పెద్దలు ఎంతో విజ్ఞానాన్ని, శాస్త్ర సాంకేతిక అంశాలను నిక్షిప్తపరచిన రాతప్రతులను (మాన్యుస్క్రిప్ట్) భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత అందరిమీదా ఉందని సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ డీవై చంద్రచూడ్ తెలిపారు. తిరుపతి పర్యటనకు వచ్చిన సీజేఐ బుధవారం ఎస్వీ వేదవర్సిటీని సందర్శించి టీటీడీ, వర్సిటీ ద్వారా సంరక్షిస్తూ డిజిటలైజేషన్ చేస్తున్న తాళపత్రాలను పరిశీలించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ అత్యంత పురాతనమైన తాళపత్ర గ్రంథాలను ఇక్కడ అద్భుతంగా సంరక్షిస్తున్నారని తెలిపారు. వర్సిటీలో ఉన్న పురాతన న్యాయశాస్త్ర గ్రంథాల గురించి తెలుసుకున్నట్లు చెప్పారు. పురాతన తాళపత్ర గ్రంథాల రక్షణ దేశవ్యాప్తంగా చేయాలని తెలిపారు. దీని ఫలితాలు విశ్వవ్యాప్తంగా మానవులందరి శ్రేయస్సుకు దోహదపడతాయని నమ్ముతున్నానని చెప్పారు. టీటీడీ ఇటువంటి వేదవర్సిటీని నడపడం గర్వించదగ్గ విషయమన్నారు. వేదమంత్ర పఠనం వింటుంటే మనస్సు చాలా ప్రశాంతంగా, ఆనందంగా ఉందని తెలిపారు.

టీడీపీ నాయకుడి ఇంట్లో ఐటీ తనిఖీలు

తిరుపతి(నేరవిభాగం), మార్చి 27 : టీడీపీ నాయకుడు కోడూరు బాలసుబ్రహ్మణ్యం ఇంటిలో బుధవారం సాయంత్రం ఆదాయ పన్ను అధికారులు తనిఖీలు చేపట్టారు. ఈ దాడుల్లో ఎలాంటి నగదు, రికార్డులు దొరకలేదని సమాచారం. తిరుపతి నుంచి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేయడానికి ఆయన ప్రయత్నాలు చేసిన నేపథ్యంలో ఆదాయ పన్ను శాఖ తనిఖీలు జరగడం చర్చనీయాంశంగా మారింది. ఈ విషయమై బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ తన తండ్రి కాలం నుంచి రాజకీయాల్లో ఉన్నామని, ఏదైనా ఉంటే ప్రజాక్షేత్రంలో చూసుకోవాలి కానీ, ఇలాంటి దాడులు తనను భయపెట్టలేవన్నారు. ఇంట్లో ఆడవాళ్లున్నారన్న విషయం కూడా మరచి 15మంది అధికారులు ఒక్కసారిగా ప్రవేశించి భయభ్రాంతులకు గురిచేయడం బాధాకరమన్నారు.

తవ్వేకొద్దీ బయటపడుతున్న వైసీపీ బండారం

- ఒక్కచోటే రూ.40కోట్ల ప్రచార సామగ్రి నిల్వ !



గోదాములో తనిఖీ చేస్తున్న అధికారులు

రేణిగుంట, మార్చి 27 : తిరుపతి విమానాశ్రయ సమీపంలోని ప్రైవేటు గోదాముల్లో వెతికే కొద్దీ వైసీపీ ఎన్నికల ప్రచారసామగ్రి బయటపడుతోంది.రేణిగుంట- శ్రీకాళహస్తి ప్రధాన మార్గంలో వున్న పీసీఆర్ గోదాముల్లో దాదాపు రూ.40కోట్ల పైచిలుకు విలువ చేసే ప్రచార సామాగ్రి బయటపడగా ఈ విషయంలో అధికార యంత్రాంగం వ్యవహరించిన తీరు అనుమానాలకు తావిచ్చేలా వుంది.పీసీఆర్ గోదాముల్లో భారీమొత్తంలో వైసీపీ ప్రచార సామాగ్రి వుందంటూ టీడీపీ నాయకులు ఎన్నికల అధికారులకు సీ విజిల్ యాప్‌లో మంగళవారం ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. దీనిపై ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారిణి సలోమీ పోలీసు సిబ్బందితో కలసి మూడు గోదాములున్న ఆవరణను తనిఖీ చేయగా మినీ లారీ నిండా వైసీపీ ప్రచార సామగ్రి లోడ్ చేసి ఏలూరుకు తరలించేందుకు బయల్దేరుతూ కంటపడ్డారు. వాటిని కిందకు దింపి పరిశీలించగా వైసీపీ ప్రచార సామగ్రితో పాటు చీరలు, గొడుగులు, బొట్టుబిల్లలు, టవళ్ళు, టీ షర్టులు వంటివి బయటపడ్డాయి. వాటిని అధికారులు సీజ్ చేసి బిల్లులు వుంటే చూపాలని లారీ సిబ్బందిని ఆదేశించారు.రిటర్నింగ్ అధికారి సహా ఇతర అధికారులకు ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారిణి సమాచారం అందించినా ఎవరూ రాలేదు. అప్పటికే సామాజిక మాధ్యమాల్లో ఈ వ్యవహారం వైరల్ కావడంతో పాటు ఎన్నికల కమిషన్‌కు పలు ఫిర్యాదులందాయి. దీంతో మంగళవారం రాత్రి తహసిల్దారు నాగేశ్వరరావు, ఎంపీడీవో విష్ణు చిరంజీవి, సీఐలు మల్లిఖార్జున, సుబ్బరాయుడు పోలీసులతో కలసి అక్కడికి చేరుకున్నారు. గోదాము వెనుకవైపు షట్టర్ కాస్త తెరిచి వుండడంతో దాన్ని తెరిపించి లోపలికి వెళ్ళి పరిశీలించారు. భారీ ఎత్తున వైసీపీ ప్రచార సామగ్రి వుండడం కనిపించింది. వాటిని ప్రాథమికంగా రికార్డు చేసి సిబ్బందిని కాపలా వుంచి రాత్రి 10.30 గంటలకు అధికారులు వెనుదిరిగారు. మరో అరగంటకు చంద్రగిరి టీడీపీ అభ్యర్థి పులివర్తి నానీ అక్కడకు చేరుకుని గోదాముల వద్ద బైఠాయించారు. నిబంధనలకు విరుద్ధంగా వైసీపీ ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు వస్తువులు నిల్వ వుంచిందని, గోదాములకు సీల్ వేయకుండా అధికారులు ఎందుకు కాలయాపన చేస్తున్నారని ప్రశ్నిస్తూ ఆందోళనకు దిగారు.ఈ క్రమంలో బుధవారం టీడీపీ నేతలు నరసింహ యాదవ్, బొజ్జల సుధీర్‌రెడ్డి, సుగుణమ్మ తదితరులు గోదాము వద్దకు చేరుకుని పట్టుబడిన వైసీపీ సామగ్రిని పరిశీలించారు.ఎన్నికల అధికారులు రాకపోవడం, పక్కనున్న రెండు గోదాములను తెరిచి తనిఖీ చేయకపోవడం చూస్తుంటే వైసీపీకి అనుకూలంగా ఈసీ పనిచేస్తోందా అన్న అనుమానం కలుగుతోందని ఘాటుగా విమర్శించారు.మిగిలిన రెండు గోదాములను తెరవాలంటూ అక్కడే బైఠాయించారు.పట్టుబడిన సామగ్రిని పరిశీలించేందుకు వచ్చిన కమర్షియల్ టాక్స్ జీఎస్టీ అధికారులను నిలదీశారు. ఈ గోదాముల్లోనే కాకుండా సమీపంలోని రెండు ప్రైవేటు కళాశాలల్లో ఓటర్లకు పంపిణీ చేసేందుకు భారీ మొత్తంలో మద్యం, చీరలు, ముక్కుపుడకలు, కమ్మలు నిల్వ చేశారని, వాటిని తనిఖీ చేయాలని డిమాండ్ చేశారు. ఆర్డీవో, తహసీల్దార్లు కడప జిల్లాకు చెందిన వారని వీరితో పాటు ఎంపీడీవోలు, పోలీసుశాఖలో సీఐలు వైసీపీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. మధ్యాహ్నం వరకు కూడా పైస్థాయి అధికారులు రాకపోవడంతో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో కలెక్టర్ ఆదేశాల మేరకు డీఆర్వో పెంచలకిషోర్, ఆర్డీవో రవిశంకర్‌రెడ్డి, తహసీల్దారు నాగేశ్వరరావు, ఎంపీడీవో విష్ణుచిరంజీవి, అర్బన్ సీఐ మల్లికార్జున్ గోదాము తాళాలను మీడియా సమక్షంలో తీశారు. ఇందులో 40 లారీల వైసీపీ ప్రచార సామాగ్రితో పాటు ఓటర్లను ప్రభావితం చేసే వాచ్‌లు, బొట్టుబిల్లలు, గొడుగులు, మొత్తం 52 రకాల వస్తువులు ఉన్నాయి. అలాగే పక్కనున్న మరో గోదామును అధికారులు తెరిచి పరిశీలించగా అందులో 15 లారీలకు సరిపడా సరుకు కన్పించింది.వైసీపీ అభ్యర్థులు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలకు చెందిన క్యాలెండర్లు, డైరీలు, బ్యాగులు, ప్రచారానికి ఉపయోగించే మైకులను అధికారులు గుర్తించారు.వీటిని నియోజకవర్గాల వారీగా రోజుకు ఐదు లారీలు చొప్పున తరలిస్తున్నారని కూడా గుర్తించారు. కాగా గోదాములో ఉన్న సరుకు మొత్తం వైసీపీ ప్రచార సామగ్రి అని, విలువ లెక్కిస్తున్నామని ఆర్డీవో రవిశంకర్‌రెడ్డి తెలిపారు. ఈ వివాదంపై వైసీపీ ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఒక ప్రకటనలో వివరణ ఇచ్చారు. గోదాముల్లో ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే వస్తువులుంటే జప్తుచేసుకోవచ్చన్నారు.ప్రచార సామగ్రికి సంబంధించి రసీదులు, బిల్లులు ఎన్నికల సంఘానికి సమర్పించామని చెప్పారు.రాజకీయ పార్టీ తమ ప్రచారంలో భాగంగా అన్ని అనుమతులతో కొనుగోలు చేసుకుని వాడుకునే సామగ్రికి ఎవరూ అడ్డుపడకూడదని కోరారు.



చెవిరెడ్డి కుటుంబ డైరీలు, ప్రచార మైకులు



గోదాములో సరుకును పరిశీలిస్తున్న టీడీపీ నేతలు

టీడీపీలో చేరిన వైసీపీ నాయకులు



కామకూరు నాయకులను ఆహ్వానిస్తున్న కురుగొండ్ల రామకృష్ణ

బాలాయపల్లి, మార్చి27: మండలంలోని కామకూరు మాజీ సర్పంచ్ కిరణ్మయి ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు పట్టెం రమణయ్య తో పాటు సుమారు 50 కుటుంబాల వారు టీడీపీలో చేరారు. బుధవారం మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కూను శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు నిత్యావసరాల పంపిణీ



నిత్యావసరాలను అందజేస్తున్న రోటరీ వెస్ట్‌క్లబ్ సభ్యులు

గూడూరు, మార్చి 27: స్థానిక డీఎస్ఆర్ కమ్యూనిటీ హాలులో బుధవారం రోటరీ వెస్ట్‌క్లబ్ ఆధ్వర్యంలో బుస్సారెడ్డి శ్రీకాంత్‌రెడ్డి దాతృత్వంతో దివ్యాంగులకు నిత్యావసరాలను అందజేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు సనత్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ దివ్యాంగులకు ప్రతినెలా తమ క్లబ్ ఆధ్వర్యంలో నెలకు సరిపడా నిత్యావసరాలను అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ధనుంజయరెడ్డి, నాగులు, సుబ్రమణ్యం, రాఘవరెడ్డి, ఎస్ఎల్ఎన్‌బాబు, శ్రీనివాసులు, బలరామి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు రొట్టెలు, పండ్ల పంపిణీ



వృద్ధులకు పండ్లు, రొట్టెలు అందజేస్తున్న జనసేన నాయకులు

గూడూరు, మార్చి 27: స్థానిక సాయిరాం చారిటీస్ వృద్ధాశ్రమంలో బుధవారం సినీ హీరో రామ్‌చరణ్ పుట్టిరోజు సందర్భంగా అఖిలభారత చిరంజీవి యువత, జనసేన పార్టీ ఆధ్వర్యంలో వృద్ధులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జనసేన ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షుడు తీగల చంద్రశేఖర్ మాట్లాడుతూ సినీ అభిమానులను సేవారంగం వైపు నడిపించిన ఘనత మెగా కుటుంబానికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇంద్రవర్ధన్, చంద్రనీల్, సాయి, మనోజ్, తిరుపాల్, పెంచలయ్య, సనత్, శ్రీనాథ్, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రాలు ఏర్పాటు చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో శంకరయ్య

కోట, మార్చి 27 : పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల సౌకర్యం కోసం చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని ఎంపీడీవో శంకరయ్య ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాల యంలో బుధవారం పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రాలకు వచ్చే ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగరాదన్నారు. అలాగే వేసవి వచ్చేసిన నేపథ్యంలో గ్రామాల్లో తాగునీటి సమస్యలేకుండా పంచాయతీ కార్యదర్శులు చర్యలు తీసుకోవాలని సూచించారు.

పోలింగ్ కేంద్రాల తనిఖీ

మండల పరిధిలోని కేశవరం, మద్దాలి, మద్దాలి కండ్రిగ గ్రామాల్లో ఉన్న పోలింగ్ కేంద్రాలను ఎంపీడీవో శంకరయ్య తనిఖీ చేశారు. ఆయా కేంద్రాల వద్ద ఓటర్ల సౌకర్యాల విషయమై పరిశీలించారు.

ముగిసిన పదో తరగతి పరీక్షలు

కోట, మార్చి 27 : మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలలో బుధవారంతో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు ముగిశాయి. ఈ నెల 18వ తేదీ నుంచి కోటలోని బీసీ బాలురు, బీఆర్ అంబేడ్కర్ గురుకులాలతో పాటు విద్యానగర్‌లోని బాలభారతి, చిట్టేడులోని యానాదుల గురుకుల పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలలో 1148 మంది విద్యార్థులు ఈ పబ్లిక్ పరీక్షలను రాశారు. చివరి పరీక్ష సాంఘిక శాస్త్రంతో పరీక్షలు ముగియడంతో ఆయా గురుకులాలు, సాంఘిక సంక్షేమ వసతి గృహాలలోని విద్యార్థులు ఉల్లాసంగా ఇంటిబాట పట్టారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

చిల్లకూరు, మార్చి 27: మండలంలోని ముత్యాల పాడు, కడివేడు పోలింగ్ కేంద్రాలను బుధవారం తహసీల్దారు శ్రీనివాసులు పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్లకు ఎలాంటి ఇబ్బం దులు లేకుండా అన్ని పోలింగ్ కేంద్రాలలో వసతులు కల్పించామన్నారు. వృద్ధులు ఓటు వేసేందుకు ర్యాంపులు, తాగునీరు వసతులను సమకూర్చామన్నారు. ఆయన వెంట వీఆర్‌వో బాలాజీ, రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఇచ్చిన హామీలను విస్మరించిన వైసీపీ

గూడూరు అర్బన్, మార్చి 27: గత ఎన్నికలలో ఇచ్చిన హామీలను వైసీపీ ప్రభుత్వం విస్మరించిందని మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ మద్యనిషేధం చేస్తామని చెప్పిన జగన్ తర్వాత మాట తప్పారన్నారు. నాశిరకం మద్యం అమ్మకాలు సాగిస్తూ 30వేల మంది మరణాలకు కారణమయ్యారన్నారు. 9 సార్లు విద్యుత్‌చార్జీలను పెంచి ప్రజలపై రూ.64వేల కోట్ల భారం మోపారని మండిపడ్డారు. మెగా డీఎస్సీ లేకుండా చేసి 2.30లక్షల మంది నిరుద్యోగులను మోసం చేశారని విమర్శించారు. పెట్రోలు, డీజిల్ ధరలను పెంచివేశారన్నారు. రానున్న ఎన్నికలలో వైసీపీని ఇంటికి సాగనంపాలని కోరారు.

హత్యాయత్నంపై కేసునమోదు

చిల్లకూరు, మార్చి 27: మండలంలోని బూదనం గ్రామంలో సోమశేఖర్ అనే వ్యక్తిపై హత్యాయత్నానికి పాల్పడిన ముగ్గురిపై బుధవారం పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం మేరకు.. బూదనం గ్రామంలో ఆదివారం రాత్రి సోమశేఖర్ అనే యువకుడికి గ్రామానికి చెందిన ఏడుకొండలు, వినోద్, మౌలాల మధ్య స్వల్ప వివాదం జరిగింది. మాటమాటా పెరిగి ఘర్షణ జరిగింది. ఏడు కొండలు, వినోద్, మౌలాల కలిసి సోమశేఖర్‌పై కత్తితో దాడి చేశారు. అతడు గాయాలపాలయ్యాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఎస్ఐ అంజిరెడ్డి కేసు నమోదు చేశారు.

రైలు ఢీకొని గుర్తుతెలియని వృద్ధురాలి మృతి

తడ, మార్చి 27 : రైలు ఢీకొని గుర్తుతెలియని వృద్ధురాలు మృతి చెందింది. రైల్వే పోలీసుల కథనం మేరకు.. మండల పరిధిలోని అక్కంపేట రైల్వే స్టేషన్‌కు సమీపంలోని దిగువ రైలు మార్గంలో బుధవారం సాయంత్రం సుమారు 65 నుంచి 70 సంవత్సరాల వయస్సు కలిగిన గుర్తుతెలియని వృద్ధు రాలు పట్టాలను దాటుతుండగా రైలు ఆమెను ఢీకొంది. ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలి వద్ద ఎటువంటి ఆధారాలు దొరకలేదు. మృత దేహాన్ని సూళ్లూరుపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కారు ఢీకొని లారీ డ్రైవర్ మృతి



సంఘటనాస్థలాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ మనోజ్‌కుమార్

గూడూరు, మార్చి 27: మండలంలోని తిరువెంగలాయ పల్లి గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ లారీ డ్రైవర్ మృతిచెందాడు. రూరల్ పోలీసుల కథనం మేరకు... బాలాయపల్లి మండలం నిండలి గ్రామానికి చెందిన వెంకటాద్రి (28) లారీ డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో బుధవారం సొంత పనుల నిమిత్తం మోటారుసైకిల్‌పై గూడూరుకు వచ్చి తిరిగి గ్రామానికి వెళుతు న్నాడు. తిరువెంగలాయపల్లి గ్రామ సమీపంలో వెంకటగిరి వైపు నుంచి గూడూరు వైపు వస్తున్న ఓ కారు అదుపుతప్పి అతడి మోటారు సైకిల్‌ను ఢీకొంది. దీంతో వెంకటాద్రి మృతిచెందాడు. ఎస్ఐ మనోజ్‌కుమార్ సంఘటనా స్థలాన్ని పరిశీలిం చారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. వెంకటాద్రికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

ఎడ్ల బండ్లను ఢీకొన్న లారీ నాలుగు ఎద్దులకు గాయాలు

పెళ్లకూరు, మార్చి 27 : మండలంలోని చిల్లకూరు వడ్డిపాలెం 71వ జాతీయ రహదారిపై బుధవారం లారీ ఢీకొని నాలుగు ఎద్దులతో పాటు ఒకరికి తీవ్ర గాయాల య్యాయి. స్థానికుల కథనం మేరకు.. వడ్డిపాళానికి చెందిన మల్లి చెంచుకృష్ణయ్య, బండి రాజ, బండి శివ తదితరులు మూడు ఎద్దుల బండ్లపై వెళ్తుండగా జాతీయ రహదారిపై వెనుక నుంచి వచ్చిన లారీ ఢీకొంది. ఈ ఘటనలో నాలుగు ఎద్దులకు తీవ్ర గాయాలయ్యాయి. కూలీలు చెంచుకృష్ణయ్యకు తీవ్ర గాయాలు కాగా శివ, రాజాలకు స్వల్ప గాయాలయ్యాయి.

ఆటోబోల్తా.. ముగ్గురికి గాయాలు



సూళ్లూరుపేట, మార్చి 27: మండల పరిధిలోని పెరిమిటిపాడు వద్ద ఆటోబోల్తా పడ్డ ప్రమాదంలో ముగ్గురికి గాయాలయ్యాయి. పోలీసుల కథనం మేరకు .. బుచ్చినాయుడు కండ్రిగ నుంచి సూళ్లూరుపేటలో వివా హానికి వెళ్లేందుకు పదిమంది ఆటోలో బయలు దేరారు. పెరిమిటిపాడు సమీపంలో ఆటో అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో రత్నమ్మ, రామక్రిష్ణ, లక్ష్మీనారా యణకు గాయాలయ్యాయి. వీరిని స్థానికులు మరో ఆటోలో సూళ్లూరుపేట ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పదో తరగతి చివరి పరీక్షకు 709 మంది గైర్హాజరు

తిరుపతి(విద్య), మార్చి 27: పదో తరగతి జనరల్ విభాగ పరీక్షలు బుధవారంతో ముగిశాయి. చివరి రోజు జరిగిన సాంఘిక పరీక్షకు 709 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని జిల్లా విద్యాశాఖాధికారి శేఖర్ చెప్పారు. జిల్లా వ్యాప్తంగా 27,030 మంది హాజరుకావాల్సి ఉండగా 26,321 మంది హాజరయ్యారు. 97.37 శాతం మంది పరీక్షలు రాశారు. ఎక్కడా మాస్ కాపీగాని, డీబార్‌లుగాని చోటుచేసుకోలేదని డీఈఓ వెల్లడించారు.

28, 30 తేదీల్లో కాంపోజిట్ కోర్సుల పరీక్షలు

కాంపోజిట్ కోర్సులకు గురువారం పరీక్ష జరుగనుంది. ఉదయం 9.30 నుంచి 11.15 వరకు ఫస్ట్ లాంగ్వేజ్ పేపర్-2 పరీక్ష, ఉదయం 9.30 నుంచి 12.45 వరకు మెయిన్ లాంగ్వేజ్ పేపర్-1 పరీక్ష జరుగనుంది. శనివారం ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.45 వరకు మెయిన్ లాంగ్వేజ్-2 పరీక్ష, 9.30 నుంచి 11.30 వరకు ఒకేషనల్ పరీక్ష జరుగనుంది.

వైసీపీకి ఓటేస్తే మీ ఆస్తులు కూడా దోచేస్తారు: టీడీపీ



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న లక్ష్మీ సాయి ప్రియ

వెంకటగిరి, మార్చి 27 : పొరపాటున మళ్లీ వైసీపీకి ఓటు వేస్తే ఈ సారి మీ ఆస్తులు కూడా దోచే స్తారని వెంకటగిరి టీడీపీ అభ్యర్థి లక్ష్మీ సాయిప్రి య హెచ్చరిం చారు. బుధవారం ఆమె పట్టణంలోని 3వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి మీ ఇంటి బిడ్డగా తనను ఆదరించి గెలిపించాలని వి జ్ఞప్తిచేశారు. వెంక టగిరిలో ఐదేళ్లుగా ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. తన తండ్రి మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ఎమ్మెల్యేగా వెంకటగిరిని ఎంతో అభివృద్ధి చేశారన్నారు. నియోజకవర్గంపై తనకు పూర్తి అవ గాహన ఉందన్నారు. ఏ గ్రామానికి ఏం కావాలో తె లుసుకొన్నట్లు వివరించారు. నాన్న హయాంలో ఆ గిపోయిన పనులన్నింటినీ తిరిగి మొదలు పెడతా మన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛను రూ.4వేలు ఇంటికే తెచ్చి ఇస్తా మని వివరించారు. చేనేత కార్మికుల కష్టాలు తొలి గించే బాధ్యతను తీసుకుంటానని హామీ ఇచ్చారు.

● ప్రచారంలో తండ్రీకూతుళ్ల దూకుడు

ఎన్నికల ప్రచారంలో టీడీపీ అభ్యర్థి లక్ష్మీ సాయి ప్రియ, ఆమె తండ్రి మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రా మకృష్ణ దూకుడు పెంచారు. ఆయన బుధవారం పట్టణంలోని 10వ వార్డులో పర్యటించి తన కుమా ర్తె లక్ష్మీ సాయిప్రియను గెలిపించాలని విజ్ఞప్తి చేశా రు. వారి వెంట నాయకులు పులికొల్లు రాజేశ్వరరా వు, బీరం రాజేశ్వరరావు, కేవీకే ప్రసాద్ నాయుడు, చంద్రారెడ్డి, పునుగోటి విశ్వనాథనాయుడు, కాపా శ్రీ నివాసులు నాయుడు. గురువేంద్రనాయుడు, చలప తి, అవ్వారు సత్యనారాయణ, గంగాధర్, క్లస్టర్ ఇన్ చార్జీలు, మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

వైసీపీ పాలనలో దళితుల ఊచకోత: నెలవల

పెళ్లకూరు, మార్చి 27 : వైసీపీ పాలనలో రాష్ట్రవ్యాప్తంగా దళితులు ఊచ కోతకు గురయ్యారని టీడీపీ సూళ్లూరుపేట ఇన్‌చార్జి నెలవల సుబ్రహ్మణ్యం విమర్శించారు. మండలంలోని చెంబేడు గ్రామంలో టీడీపీ, జనసేన ఆధ్వర్యంలో బుధవారం ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్ర మానికి హాజరైన టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీమంత్రి పరసారత్నం, టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి ఉయ్యాల ప్రవీణ్ తదితర నేతలకు ఘనస్వాగతం లభించింది. ఈ సందర్భంగా మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ 30 మంది దళితులు వైసీపీ హయాంలో ఊచకోతకు గురయ్యారని తెలిపారు. డ్రైవర్ సుబ్రహ్మణ్యంను చంపేసి డోర్ డెలివరీ చేసిన ఎమ్మెల్సీ అనంతబాబుకి వైసీపీ ప్రభుత్వం కొమ్ముకాసిందన్నారు. డాక్టర్ సుధాకర్ తదితర దళితులు వైసీపీ అరాచకాలకు ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. అదే టీడీపీ పాలనలో అనేక మంది దళితులకు అనేక ఇన్నోవా కార్లు, 25 వేల ట్రాక్టర్లు పంపిణీ చేశారని గుర్తుచేశారు. చిరు వ్యాపారాలు చేసుకోవడానికి చంద్రబాబు ప్రత్యేకంగా నిధులు అందజేశారని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి టీడీపీ ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు వేలూరు మురళీకృష్ణారెడ్డి, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి వట్టికుండల శేఖర్ నాయుడు, మండల అధ్యక్షుడు సంచి కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి దేవారెడ్డి నాగేంద్రప్రసాద్‌రెడ్డి, నాయ కులు దామెర ప్రసాద్‌నాయుడు, పేరం మధుసూదన్‌నాయుడు, మరుపూరు మస్తాన్‌రెడ్డి, మల్లిరెడ్డి, నెలవల రాజేష్, దార్ల రాజేంద్ర, వేలూరు రమణయ్య, జనసేన మండల అధ్యక్షుడు మల్లాం విజయ్, మునీంద్ర, రాఘ వయ్య, బాలాజీ, వెంకటసుబ్బయ్య, మోహన్ నాయుడు, నరేంద్ర, యాళ్ల యుగంధర్, ఉచ్చూరు వెంకటయ్య, పరశురాం తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నెలవల సుబ్రహ్మణ్యం

పోలింగ్ కేంద్రాలలో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

తడ, మార్చి 27 : వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో పోలింగ్ కేంద్రాల వద్ద పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని తహసీల్దారు సయ్యద్ ఇక్బాల్ ఆదేశిం చారు. బుధవారం స్థానిక ఎంపీడీవో సమావేశ మందిరంలో బీఎల్‌వోలు, సూపర్ వైజర్లు, సెక్టార్ అధికారులతో సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాగునీరు, ఇతర మౌళిక వసతులపై దృష్టి పెట్టాల న్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనలకు అనుగుణంగా అధికారులు పని చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఏవో మురళీకృష్ణ, ఎంఈవో మల్లికార్జున, డిప్యూటీ తహసీల్దారు శరత్‌బాబు, హౌసింగ్ ఏఈ సత్యనారాయణ, పలువురు అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వైసీపీ కార్యకర్తలు టీడీపీలో చేరిక



వైసీపీ కార్యకర్తలను టీడీపీలోకి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యే రామకృష్ణ

డక్కిలి, మార్చి 27 : డక్కిలి మండలం కందలవారిప ల్లి గ్రామానికి చెందిన పలువురు వైసీపీ కార్యకర్తలు బు ధవారం మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ సమక్షం లో టీడీపీలో చేరారు. వారందరికీ ఆయన కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ నామినేషన్ల నాటికి వైసీపీ ఖాళీ అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీ సీ ఏలేశ్వరం రామచంద్రయ్య నాయుడు, చెలికం భాస్క రరెడ్డి, దందవోలు పెంచలరెడ్డి, పిల్లి శ్రీనివాసులురెడ్డి త దితరులు ఉన్నారు.

టీడీపీ రాగానే మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం



ప్రచారం నిర్వహిస్తున్న లక్ష్మీ సాయిప్రియ

బాలాయపల్లి, మార్చి27: టీడీపీ రాగానే ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పి స్తామని ఆ పార్టీ అభ్యర్థి కురుగొండ్ల లక్ష్మీసాయి ప్రియ తెలిపారు. వెంక టగిరి అభ్యర్థిగా ప్రకటిం చాక బాలాయపల్లి మండ లంలోని సుబ్రమణ్యం అనే గ్రామానికి విచ్చేశారు. తొలి సారి మండలానికి వచ్చిన ఆమెకు టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. అక్కడ నుంచి ర్యాలీగా సుబ్రమణ్యస్వామి ఆలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. టీడీపీ అధికారంలోకి వస్తే మహిళలకు బస్సులలో ఉచిత ప్రయాణంతో పాటు ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తామన్నారు. పింఛను రూ.4వేలు ఇంటి వద్దకే తీసుకొచ్చి ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పెంచలకోన ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ తానంకి నానాజీ, టీడీపీ మండల అధ్యక్షుడు రాయి మస్తాన్‌నాయుడు, రాయి సత్యం నాయుడు, కూను శ్రీహరి, సీసీ నాయుడు, సీవీకే నాయుడు, కొర్రపాటి రామచంద్ర నాయుడు, మారెళ్ల వెంక టాద్రి, వల్లెపు ఈశ్వర్, గుండుబోయిన గోపాల్‌యాదవ్, మురళి, జయచంద్రనాయుడు, శేఖర్, మద్దూరు కృష్ణ, దాసరి కోటేశ్వరరావు, జడపల్లి కోటేశ్వరరావు, వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళి అతిక్రమిస్తే చర్యలు



సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దారు కళ్యాణి

నాయుడుపేట టౌన్, మార్చి 27 : ఎన్నికల నియమా వళిని అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తహసీల్దారు కళ్యాణి హెచ్చరించారు. తన కార్యాల యంలో బుధవారం ఫ్లయింగ్ స్క్వాడ్, సెక్టార్ ఆఫీసర్లతో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. నాయుడుపేట అర్బన్ పరిధిలో 37, రూరల్‌లో 37 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణం లో జరిగేందుకు ప్రతి ఒక్క అధికారీ కృషిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జనార్దన్‌రెడ్డి, సీఐ శ్రీనివాసులురెడ్డి, ఎస్ఐ గోపీ, ఎంపీడీవో ప్రేమ్‌రాజ్, డిప్యూటీ తహసీల్దారు రాజేంద్ర ఉన్నారు.

కిక్కు ఎక్కింది!

గత ఐదేళ్లతో పోలిస్తే పెరిగిన రూ.324 కోట్ల విక్రయాలు



తిరుపతి(నేరవిభాగం), మార్చి 27 : గడచిన ఐదేళ్ల కంటే మద్యం విక్రయాలు భారీగా పెరిగాయి. ప్రభుత్వానికి ఆదాయం అదేస్థాయిలో చేరింది. ఎక్సైజ్ అధికారుల గణాంకాల మేరకు.. 2014 నుంచి 2019 వరకు తిరుపతి ఐఎంఎల్ డిపో, చిత్తూరు ఐఎంఎల్ డిపోల పరిధిలో దాదాపు రూ.6,242 కోట్ల మద్యం విక్రయాలు జరిగాయి. వైసీపీ ప్రభుత్వం వచ్చాక నాసిరకం బ్రాండ్లు విక్రయించడమేగాక ధరలు పెంచేశారు. ఈ లెక్కన 2019 నుంచి 2024 మార్చి 25వ తేదీ వరకు తిరుపతి జిల్లావ్యాప్తంగా రూ.6,566 కోట్ల మద్యం విక్రయాలు జరిగినట్లు ఎక్సైజ్ అధికారుల గణాంకాలు చెబుతున్నాయి. అంటే రూ.324 కోట్లు పెరిగింది. ఎన్నికల సమయంలో జగన్ చెప్పిన మద్యపాన నిషేధం మాట గాలికివదలి మందుబాబుల జేబులు గుల్లచేశారు. కాగా, ఈ ఐదేళ్లలో నాసిరకం మందు తాగి 105 మంది మరణించారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.

మద్యం దుకాణాలకంటే బార్లలోనే అత్యధిక సేల్స్

వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రైవేటు మద్యం దుకాణాలను మూసివేసి ప్రభుత్వ మద్యం దుకాణాలను ఏర్పాటు చేసింది. తిరుపతి మద్యం డిపో పరిధిలో 148, గూడూరు డిపో పరిధిలో 105 షాపులు ఉన్నాయి. వీటితోపాటు 40 బార్లు, ఫైస్టార్ హోటళ్లు ఉన్నాయి. ఇప్పటివరకు అందిన సమాచారం మేరకు ప్రభుత్వ మద్యం దుకాణాల కంటే బార్లలోనే అత్యధికంగా మందుబాబులు మద్యం తాగారు. జనవరి నుంచి మార్చి 25 వరకు బీర్లకంటే ఐఎంఎల్ లిక్కర్ అమ్మకాలు ఎక్కువగా జరిగాయి.

ఆదర్శ పాఠశాలలో ఇంటర్ ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

తడ, మార్చి 27 : మండల పరిధిలోని అక్కంపేట వద్ద ఉన్న ఆదర్శ పాఠశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సౌజన్య తెలిపారు. 2024 -25 విద్యా సంవత్సరానికి గాను పదో తరగతి పాస్ అయిన విద్యార్థులు అర్హులని ఈ నెల 28వ తేదీ నుంచి మే 22వ తేదీలోగా దరఖాస్తు చేసుకో వాలని వెల్లడిం చారు. ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఈసీ కోర్సులకు సంబంధించి ఆంగ్ల మాధ్యమంలో సీట్లకు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. మిగిలిన వివరాలకు పాఠశాలలో సంప్రదించవచ్చని తెలియజేశారు. ఈ మేరకు బుధవార ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు.

పవన్‌కళ్యాణ్‌తో వరప్రసాద్ భేటీ



గూడూరు అర్బన్, మార్చి 27: జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌ను తిరుపతి బీజేపీ ఎంపీ అభ్య ర్థిగా పోటీ చేస్తున్న వరప్రసాద్ రావు మర్యాద పూర్వకంగా కలిశారు. మంగళ గిరిలోని జనసేన పార్టీ కార్యాలయంలో బుధ వారం కలి శారు. ఎన్నికల్లో సహకారం అందించాలని పవన్ కళ్యాణ్‌ను కోరినట్లు వరప్రసాద్‌రావు తెలిపారు.

బర్డ్‌లో కృత్రిమ అవయవాల అమరిక కేంద్రం

● కృత్రిమ అవయవాల తయారీకి రూ.కోటి విరాళం



కృత్రిమ అవయవాల అమరిక కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దాత బాలసుబ్రహ్మణ్యం

తిరుపతి(వైద్యం), మార్చి 27 : బర్డ్ ఆస్పత్రిలో రోగుల అవసరార్థం దాతల సహకారంతో కృత్రిమ అవయవాల అమరిక కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకురావడం గర్వకారణమని బర్డ్ ప్రత్యేకాధికారి డాక్టర్ రాచపల్లి రెడ్డెప్పరెడ్డి పేర్కొన్నారు. బర్డ్‌లో కృత్రిమ అవయవాల తయారీ, అమరిక కోసం సేలానికి చెందిన దాత బాలసుబ్రహ్మణ్యం రూ.కోటి విరాళాన్ని అందించారు. దీంతో ఏర్పాటు చేసిన కృత్రిమ అవయవాల అమరిక కేంద్రాన్ని దాత చేతుల మీదుగా బుధవారం ప్రారంభించారు. బాల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ నడవలేని పరిస్థితులో ఉన్న వారికి చేయూతగా తనవంతు ఈ సహకారాన్ని అందించినట్లు తెలిపారు. రెడ్డెప్పరెడ్డి మాట్లాడుతూ బర్డ్‌లో కాళ్లు లేని వారిని సైతం నడిపించాలనే లక్ష్యంతో అత్యాధునిక కృత్రిమ అవయవాల తయారీ, అమరిక కేంద్రం అందుబాటులోకి రావడం హర్షణీయమన్నారు.

సమస్యాత్మక గ్రామాలపై నిఘా

సూళ్ళూరుపేట, మార్చి 27: ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో గ్రామాలలో ఎలాంటి అవాం ఛనీయ సంఘ టనలు చోటుచేసుకోకుండా ప్రత్యేక నిఘా ఉంచినట్లు సీఐ మధుబాబు, ఎస్ఐ రహీంరెడ్డి పేర్కొన్నారు. మండలం లోని కోటపోలూరు, మన్నేముత్తేరి, ఆబాక, జంగాలల్లె గ్రామాలలో బుధవారం కేంద్ర బల గాలతోకలిసి పోలీసు కవాతు నిరహించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ప్రతిఒక్కరూ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియో గించుకోవాలన్నారు.